www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 24 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 236 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## ఆదిలాబాద్ పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు

- చెడిపోయిన రోడ్లకు రూ.85 లక్షలతో రూ. 30 లక్షల తో సైడ్ డ్రైన్, సిసి రోడ్లు నిర్మాణం
- కోటి రూపాయలతో నీటి అవసరాల కొరకు ఆరు లక్షల కెపాసిటీ గల Ohsr నీటి ట్యాంక్ నిర్మాణం కోసం భూమి పూజ
- ఆదిలాబాద్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

మిగతా2లో..

## అమెజాన్ కంపెనీ తో 60 వేల కోట్ల ఒప్పందం

- సీఎం రేవంత్ రెడ్డి

- దావోస్ లో రైజింగ్ ప్రతినిధి బృందం తో అమెజాన్ కంపెనీ ప్రతినిధుల ఒప్పందం




మిగతా2లో..





# దావోస్ వేదికగా తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

- రూ.1.78 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు
- ఈ ప్రాజెక్టుల వల్ల సుమారు 49,550 మందికి ఉద్యోగాలు
- బాగా పనిచేసిన తెలంగాణ రైజింగ్ నినాదం
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌తో మరింత ఆకర్శణ
- పెట్టుబడుల్లో రికార్డు నమోదు చేసిన రేవంత్ బృందం

**హైదరాబాద్,జనవరి 23( వెలుతురు):** ప్రపంచ ఆర్థిక సదస్సు దావోస్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. 16 ప్రముఖ కంపెనీలు సుమారు రూ.1.78 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ప్రాజెక్టుల వల్ల సుమారు 49,550 మందికి ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, ఆశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తదితరులు దావోస్ పర్యటనలో పాల్గొన్నారు. దాదాపు నాలుగురోజుల పర్యటనలో సిఎం రేవంత్ బృందం బిజీగా గడిపింది. అనేక కంపెనీలతో చర్చలు జరిపి పెట్టుబడులను ఆకర్శించింది. తెలంగాణ రైజింగ్ నినాదాం బాగా కలిసివచ్చింది. అలాగే హైదరాబాద్‌కు ఉన్న బ్రాండ్ ఇమేజ్ కూడా పనికి వచ్చింది. దీంతో పలు కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపాయి. ప్రధానంగా 6 ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరిగాయి. సన్ పెట్రో కెమికల్స్ సంస్థ భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టుల ఏర్పాటుకు ముందుకు వచ్చింది. నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు. 3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో విద్యుత్తు ఏర్పాటు చేయనుంది. . 5440 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు. రూ. 45,500 కోట్ల పెట్టుబడులు.. 7వేల ఉద్యోగాల కల్పనకు అవకాశం ఏర్పడింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ద్వారా ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలో భారీ పెట్టుబడులు రానున్నాయి. రూ.60,000 కోట్ల భారీ పెట్టుబడికి అమెజాన్ ముందుకు రావడం విశేషం. ఇకపోతే కంట్రోల్ ఎస్ తెలంగాణలో

మిగతా2లో..

## పటాన్‌చెరు కాంగ్రెస్‌లో వర్గవిభేదాలు

- పరస్పర దాడులపై పిసిసి ఆగ్రహం
- విచారణకు ఆదేశించిన మహేశ్ కుమార్ గౌడ్



మిగతా2లో..

**హైదరాబాద్,జనవరి 23 ( వెలుతురు):** పఠాన్ చెరు కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు భగ్గుమన్న వేళ పిసిసి దీనిపై సీరియస్‌గా స్పందించింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి క్యాంప్ ఆఫీసుపై నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్

## మంత్రి పొంగులేటి ని కలిసిన టీఎన్జీఓ నేతలు

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 23:** నూతనంగా ఏర్పాటయిన టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ని గురువారం నాడు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో కలిశారు, అనంతరం మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి ఉద్యోగుల సహకారం అవసరం ఉందన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బకాయిలు త్వరలోనే ప్రభుత్వం చెల్లిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు, దీంతో తెలంగాణ ప్రభుత్వ ఖమ్మం జిల్లా ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు సకాలంలో చెల్లించాలని మంత్రి హామీ ఇవ్వడం అభినందనీయమన్నారు, ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టీఎన్జీఓ నేతలు భారీ సంఖ్య లో వచ్చి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిశారు,



## కరీంనగర్ కు నేడు కట్టర్ రాక...

- 24 గంటలపాటు తాగునీటి సరఫరాను ప్రారంభించనున్న కేంద్ర మంత్రి
- బండి సంజయ్ తో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న మనోహర్ లాల్ కట్టర్
- బైపాస్ రోడ్ లో డంప్ యార్డ్ ను సందర్శించున్న కేంద్ర మంత్రి
- హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభకు హాజరుకానున్న కట్టర్
- కేంద్ర మంత్రి పర్యటనలో పాల్గొననున్న రాష్ట్ర మంత్రులు పొంగులేటి, పొన్నం..

మిగతా2లో..



**కరీంనగర్ వెలుతురు జనవరి 23:** కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ రేపు ఉదయం 10.30 గంటలకు కరీంనగర్ కు రానున్నారు. రేపు ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రికి స్వాగతం పలుకుతారు. అక్కడి నుండి నేరుగా పొంగులేటి, పొన్నంతో కలిసి కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ప్రత్యేక హెలికాప్టర్ లో కరీంనగర్ లోని స్పోర్ట్స్ స్కూల్ కు చేరుకుంటారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అక్కడ కట్టర్ కు ఘన స్వాగతం పలుకుతారు. అనంతరం సంజయ్ తో కలిసి నేరుగా ఆర్ అండ్ బి గేస్ట్ హౌజ్ కు వస్తారు. అక్కడి పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తారు.

అనంతరం బండి సంజయ్, రాష్ట్ర మంత్రులతో కలిసి ఉదయం 11 గంటలకు తెలంగాణ చౌక్ కు

## దిల్‌రాజ్ నివాలంలో మూడోరోజూ సోదాలు

- మహిళా అధికారి తీరుపై దిల్‌రాజు వాగ్వాదం



మిగతా2లో..

**హైదరాబాద్,జనవరి 23( వెలుతురు):** ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో ఆదాయపు పన్ను శాఖ ఉన్నతాధికారులు సోదాలు మూడో రోజు.. గురువారం కొనసాగాయి. డాక్యుమెంట్లు

## విద్యుత్ శాఖ సమ్మర్ యాక్షన్ ప్లాన్ -2025 పై డిప్యూటీ సీఎం రివ్యూ



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 23:** ప్రజా భవన్ లో గురువారం రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ పై అనుసరించాల్సిన యాక్షన్ ప్లాన్ పై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ట్రాన్స్కో మరియు డిస్కమ్ లకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గతంలో ఇలా ముందస్తు సమ్మర్ ప్లాన్ జరగలేదు. రాబోయే వేసవి కాలంలో ఎటువంటి అంతరాయం లేకుండా పవర్ సప్లయ్ చేస్తామని భట్టి

మిగతా2లో..

## ప్రపంచానికి మార్గదర్శిగా భారత్

- పలు కంపెనీలతో సిఎం చంద్రబాబు వరుస భేటీలు
- వేలకోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

మిగతా2లో..

**అమరావతి,జనవరి 23( వెలుతురు):** ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో అత్యుత్తమ స్థానంలో ఉందని ఎపి



## కృష్ణా జలాల కేటాయింపు వ్యవహారం

- ఎపి పిటిషన్‌పై ఫిబ్రవరిలో విచారిస్తాం
- సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,జనవరి 23( వెలుతురు):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య కృష్ణా జలాల కేటాయింపు వ్యవహారంలో ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ఫిబ్రవరిలో విచారణ చేపడతామని సుప్రీంకోర్టు తెలిపింది. కృష్ణా ట్రైబ్యునల్ నీటి పంపకాల విషయంలో గురువారం సర్వోన్నత న్యాయస్థానంలో ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేయడంతో.. ఈ మేరకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. కృష్ణా ట్రైబ్యునల్‌కు

మిగతా2లో..

## మేయర్, డిప్యూటీ మేయర్‌లపై అవిశ్వాస తీర్మానం

- పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- నగరంలో పనులు ఆగిపోయాయన్న తలసాని
- కమిషన్ ఇలంబర్తిని కలసి వినతి పత్రం సమర్పణ



మిగతా2లో..

(మొదటి పేజీ తరువాయి..)

## అమెజాన్ కంపెనీ తో 60 వేల కోట్ల ఒప్పందం



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 23:**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో అమెజాన్ (అమెజాన్ ) కంపెనీతో రూ.60,000 కోట్ల విలువైన అతి పెద్ద పెట్టుబడి ఒప్పందాన్ని కుదుర్చుకుంది. హైదరాబాద్ లో డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అమెజాన్ (అమెజాన్ ) సంస్థ ఒప్పందం చేసుకుంది. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరంలోని తెలంగాణ పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర పరిశ్రమలు–ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి అమెజాన్ వెబ్ సర్వీసెస్ (అమెజాన్ వెబ్ సర్వీసెస్ ) గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ పుంకే తో గురువారం భేటీ అయ్యారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ రూ. 60,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళికలతో హైదరాబాద్‌లో తమ డేటా సెంటర్‌లను పెద్ద ఎత్తున విస్తరిస్తోంది.భవిష్యత్తులో అర్టిఫిషియల్ ఆధారిత క్లౌడ్ సేవల వృద్ధికి ఈ డేటా సెంటర్లు కీలకంగా మారనున్నాయి. తెలంగాణలో తన క్లౌడ్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి 2030 నాటికి 4.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులను అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇప్పటికే ప్రకటించింది. ఒక బిలియన్ పెట్టుబడులతో రాష్ట్రంలో మూడు సెంటర్లను గతంలోనే అభివృద్ధి చేసింది. ఈ మూడు కేంద్రాలు ఇప్పటికే పనిచేస్తున్నాయి.కొత్తగా చేపట్టే విస్తరణ ప్రణాళికలకు అవసరమైన భూమిని కేటాయించాలని అమెజాన్ వెబ్ సర్వీసెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. రాష్ట్ర ప్రభుత్వం అందుకు అంగీకరించింది. అమెజాన్ వంటి ప్రపంచ దిగ్గజ కంపెనీలు మన రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్ తో ప్రజా ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన ప్రయత్నాలు ఫలించాయని అన్నారు. ఈ ఒప్పందంతో హైదరాబాద్ దేశంలో డేటా సెంటర్ల కేంద్రంగా తిరుగులేని గుర్తింపు సాధిస్తుందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

## ఆదిలాబాద్ పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 23:**

ఆదిలాబాద్ పట్టణంలోని సమస్యలు అనేక సంవత్సరాల నుంచి పరిష్కారం కాకా పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వార్డుల వారీగా గుర్తించి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గురువారం మహాలక్ష్మి వాడల్లో చెడిపోయిన రోడ్లకు రూ.85 లక్షలతో నిర్మాణం,రూ. 30 లక్షల తో మహాలక్ష్మి వడలో సైడ్ డ్రెన్, సిసి రోడ్లు నిర్మాణం, కోటి రూపాయలతో నీటి అవసరాల కొరకు ఆరు లక్షల కెపాసిటీ గల Ohsr నీటి ట్యాంక్ నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డులలో 11 కోట్ల నిధులతో పలు పనులు ప్రారంభించామన్నారు. అమృత్ పథకంలో భాగంగా ?300 కోట్ల రూపాయలు తో పట్టణంలో పైప్లైన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు నిర్మాణం చేపట్టామా జరిగిందన్నారు. మంజూరన్నటువంటి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. నాణ్యతతో కూడినటువంటి పనులను చేయాలని అధికారులను సూచించారు. ప్రభుత్వం ఇచ్చేటువంటి పనులు కదా అని కాంట్రాక్టర్లకు లాభం చేసే విధంగా ఎప్పటికీ చిరస్థాయి నిలిచే విధంగా నాణ్యతతో పనులు చేపట్టాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో సంయుక్త కార్యచరణతో మిగతా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఆదిలాబాద్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు కార్యక్రమంలో అధికారులు బిజెపి నాయకులు కేశవ్, మహేందర్. ఆదినాథ్ స్వప్నిల్ తదితరులున్నారు

## పటాన్‌చెరు కాంగ్రెస్‌లో వర్గవిభేదాలు

గౌడ్ అనుచరులు దాడి చేయడం ఇరు వర్గాల మధ్య అగ్గి రాజేసింది. నేతల మధ్య వర్గ పోరు ప్రభుత్వానికి ఇబ్బందిగా మారడంతో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్‌లో జరుగుతోన్న పరిణామాలపై టీపీసీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో పటాన్ చెరు కాంగ్రెస్‌లో చోటు చేసుకున్న ఘటనపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆదేశాల మేరకు విచారణకు ఆదేశించింది. ఈ మేరకు ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పార్టీ ప్రధాన కార్యదర్శి వినోద్ రెడ్డిల కమిటీ సభ్యులుగా నియమించిన టీపీసీసీ.. పటాన్ చెరు ఘటనపై విచారణ జరిపి పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కాగా.. పటాన్ చెరు కాంగ్రెస్?లో వర్గ విభేదాలు తారాస్థాయికు చేరుకున్నాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మధ్య వర్గ పోరు మరింత ముదిరింది. ఎమ్మెల్యే గూడెం అసలైన కాంగ్రెస్ కార్యకర్తలను పట్టించుకోవడం లేదని.. కాంగ్రెస్ నేతలపైన దాడులు చేయిస్తున్నారని గురువారం కాట శ్రీనివాస్ గౌడ్ అనుచరులు నియోజకవర్గంలో ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చేసుకుంది. ఇదిలా ఉండగానే.. కాట శ్రీనివాస్ గౌడ్ అనుచరులు పటాన్ చెరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు ముట్టడించారు. ఎమ్మె?ల్యే క్యాంఫ్ ఆఫీసులో ఫర్నీచర్ ధ్వంసం చేయడంతో పాటు కుర్చీలు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ÷ర్ అయ్యారు. కాట శ్రీనివాస్ గౌడ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి.. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని హై కమాండ్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కాట, గూడెం మధ్య వర్గ పోరు తీవ్ర స్థాయికి చేరడంతో పటాన్ చెరు నియోజకవర్గ పరిణామాలపై కాంగ్రెస్ విచారణకు ఆదేశించింది.

## దిల్‌రాజ్ నివాలంలో మూడోరోజూ సోదాలు

తనిఖీ చేస్తున్న మహిళా ఉన్నతాధికారితో దిల్ రాజు వాదనకు దిగారు. దీంతో సదరు మహిళా అధికారి ప్రతిస్పందించగా.. దిల్ రాజు సీరియస్‌గా అక్కడ నుంచి వేగంగా వెళ్లిపోయారు. సంక్రాంతి పండగ వేళ.. రామ్ చరణ్ హీరోగా దిల్ రాజ్ నిర్మాతగా గేమ్ చేంజర్ చిత్రం విడుదలైంది. అలాగే విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ హీరో హీరోయిన్లుగా తెరకెక్కినన సంక్రాంతి వస్తున్నాం చిత్రం సైతం రిలీజ్ అయింది. ఇక డిసెంబర్ తొలి వారంలో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కిన పుష్ప 2 చిత్రం విడుదలైంది. చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకొన్నాయి. దీంతో ఆయా చిత్రాల నిర్మాతల నివాసాలు, కార్యాలయాలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఏక కాలంలో దాడులు నిర్వహించారు. అయితే దిల్ రాజ్ నివాసంలో తనిఖీలు ఇంకా కొనసాగుతోన్నాయి. మరోవైపు ఈ దాడుల్లో పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు ప్రచారం అయితే నడుస్తోంది. అదీకాక పుష్ప 2 చిత్రం సైతం భారీ విజయాన్ని సొంతం చేసుకొంది. దీంతో మైత్రీ మూవీ మేకర్స్ చిత్ర నిర్మాతలు నివాసాల్లో సైతం ఐటీ శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ క్రమంలో ఇటీవల విడుదలైన చిత్రాలను ఎన్ని కోట్ల రూపాయిలతో నిర్మించారు. అంత నగదు ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు. ఆయా సినిమాలకు ఏ మేర లాభాలు వచ్చాయి. పన్నుల రూపంలో ఎంత చెల్లించాల్సి ఉంది.. తదితర అంశాలకు సంబంధించి ఆ యా చిత్రాల నిర్మాతలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు.

## విద్యుత్ శాఖ సమ్మర్ యాక్షన్ ప్లాన్ -2025 పై డిప్యూటీ సీఎం రివ్యూ

విక్రమార్క ప్రకటించారు,మార్చ్ నెల నుండి అత్యధిక విద్యుత్ డిమాండ్ మొదలవుతుంది.డిమాండ్ కి తగ్గట్లుగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందివ్వాలని దాని కోసమే సమ్మర్ యాక్షన్ ప్లాన్ –2025 ను ఏర్పాటు చేసినట్లుగా భట్టి విక్రమార్క వెల్లడించారు,అన్ని జిల్లాలను తక్షణమే పర్యవేక్షణ చేయాల్సిందిగా విద్యుత్ శాఖ డైరెక్టర్ లను, చీఫ్ ఇంజనీర్ల ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు,గ్రామాలకు వెళ్లి స్థానిక అవసరాలకు అనుగుణంగా రైతులకు,ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాల్సిందిగా విద్యుత్ అధికారులను ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ రివ్యూ మీటింగ్ లో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు,

# హైదరాబాద్ లో ఇన్ఫోసిస్ ఐ టి క్యాంపస్ విస్తరణ

- 17 వేల ఉద్యోగ నియామకాలకు గ్రీన్ సిగ్నల్
- 750 కోట్ల వ్యయం తో ఐ టి భవనాల నిర్మాణాలు



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 23:**

ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ హైదరాబాద్‌లో తమ ఐటీ క్యాంపస్ ను విస్తరించనుంది. పోచారంలో ఉన్న ఇన్ఫోసిస్ క్యాంపస్ లో అదనంగా 17 వేల ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఇన్ఫోసిస్ ప్రణాళికను సిద్ధం చేసింది. అందుకు అనుగుణంగా అక్కడున్న సదుపాయాలను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో ఇన్ఫోసిస్ సీఎఫ్వో జయేష్ సంఘ్రాజ్కా చర్చలు జరిపిన అనంతరం పెట్టుబడుల విస్తరణకు అంగీకారం కుదిరింది.ఈ ఒప్పందంలో భాగంగా ఇన్ఫోసిస్ సంస్థ మొదటి దశలో రూ.750 కోట్ల పెట్టుబడితో కొత్త ఐటీ భవనాల నిర్మాణం చేపడుతుంది ,వచ్చే రెండు మూడేండ్ల లో ఈ నిర్మాణం పూర్తవుతుంది, ఈ కొత్త సెంటర్ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ఐటీ



పర్యావరణ వ్యవస్థకు గణనీయంగా దోహదపడుతుంది దేశంలో ప్రముఖ ఐటీ గమ్యస్థానంగా తెలంగాణ ప్రతిష్టను మరింత పెంచుతుంది.ఇప్పటికే ఇన్ఫోసిస్ హైదరాబాద్ లో దాదాపు 35,000 మంది ఉద్యోగులున్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవటం కొత్త ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని, ఇప్పుడున్న ఐటీ సమూహాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉమ్మడి దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని జయేష్ సంఘ్రాజ్కా అన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేసే లక్ష్యంతో అన్ని రంగాల్లో ప్రముఖ సంస్థలు, పారిశ్రామిక దిగ్గజాలకు ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# దావోస్ వేదికగా తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి..)

అత్యాధునిక ఏఐ డేటాసెంటర్ క్లస్టర్ ఏర్పాటుచేయనుంది. 400 మెగా వాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. రూ. 10,000 కోట్ల పెట్టుబడితో 3,600 మందికి ఉపాధి దక్కనుంది. జేఎస్ డబ్ల్యూ సంస్థ రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. రూ.800 కోట్ల పెట్టుబడులు, 200 ఉద్యోగాలు దక్కనున్నాయి. స్కైరూట్ ఏరో స్పేస్ సంస్థ కూడా తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు కోసం రూ.500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఇకపోతే మేఘా ఇంజినీరింగ్ మూడు కీలక ఒప్పందాలు చేసుకుంది: రాష్ట్రంలో 2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రాజెక్టు. అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్‌నెస్ రిసార్ట్ ఏర్పాటు చేయనుంది. రూ.15000 కోట్ల పెట్టుబడులతో , 5,250 మందికి ఉపాధి రానుంది. హెచ్‌సీఎల్ టెక్ సెంటర్ హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. దీంతో. 5వేల మందికి ఉపాధి కలుగనుంది. హైదరాబాద్‌లో విప్రో కంపెనీ విస్తరణ చేపట్టనుంది.. గోపన్‌పల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్ ద్వారా 5వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ క్యాంపస్ విస్తరణకు అంగీకరించింది. పోచారంలో ఐటీ క్యాంపస్‌లో కొత్త సెంటర్ ద్వారా రూ.750 కోట్ల పెట్టుబడులు.. 17,000 ఉద్యోగాలు దక్కనున్నాయి. ఇకపోతే యూనిలివర్ కంపెనీ కామారెడ్డి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్ ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో బాటిల్ క్యాప్‌లను ఉత్పత్తి చేసే కొత్త తయారీ యూనిట్ ఏర్పాటుతో దాదాపు వెయ్యి మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్ ఎర్పాటుకు అంగీకరించింది. . 300 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ఏర్పాటుకు. రూ.15,000 కోట్ల పెట్టుబడులు పెటటనుంది. అమెరికాకు చెందిన కంపెనీ ఉర్సా క్లస్టర్స్ అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను స్థాపించనుంది. రూ. 5000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ప్రపంచ అగ్రగామి సంస్థ బ్లాక్‌స్టోన్ హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం 4,500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. అక్షత్ గ్రీన్ టెక్ (మైత్రా ఎనర్జీ (గ్రూప్ కంపెనీ) అత్యాధునిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రూ.7,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలో పేరొందిన ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ కంపెనీ దాదాపు 800 మంది ఉద్యోగులు పనిచేసేందుకు వీలుగా హైదరాబాద్‌లో నూతన కార్యాలయం ఏర్పాటుకు ముందుకు వచ్చింది. సంగారెడ్డిలో ప్రస్తుతమున్న సుహానా ప్లాంట్ పక్కనే కొత్తగా ఎక్సెలెన్స్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. మొత్తంగా అనేక ఒప్పందాలు, పెట్టుబడులతో తెలంగాణ దావో వేదికగా మంచి స్పందనను సంపాదించింది. రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ఫలించాయనే చెప్పాలి.

# కరీంనగర్ కు నేడు కట్టర్ రాక...

(మొదటి పేజీ తరువాయి..)

విచ్చేసి రూ.8.2 కోట్లతో మల్టీపర్పస్ స్కూల్ లో చేపట్టిన పార్క్ పనులను ప్రారంభిస్తారు. అక్కడి నుండి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియం వద్దకు వెళతారు. రూ.22 కోట్లతో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్, అనుబంధ పనులను ప్రారంభిస్తారు.

అక్కడి నుండి హౌజింగ్ బోర్డు కాలనీకి వెళతారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హౌజింగ్ బోర్డు కాలనీ పరిధిలో రోజంతా మంచి నీళ్లను సరఫరా చేసే చారిత్రక కార్యక్రమాన్ని బండి సంజయ్ తో కలిసి ప్రారంభించనున్నారు. ఇకపై హౌజింగ్ బోర్డు కాలనీ పరిధిలోని 2,660 ఇండ్లకు ప్రతిరోజు 24 గంటలపాటు తాగునీటిని సరఫరా కానుంది. ఇప్పటి వరకు దేశంలోని ఒకటి, రెండు పట్టణాల్లో మాత్రమే ఇటీవల 24 గంటలపాటు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని ఏ పట్టణంలోనూ 24 గంటలపాటు నిరంతరాయంగా మంచి నీటిని సరఫరా చేస్తున్న దాఖలాల్లేవు. కరీంనగర్ ఆ రికార్డును సాధించబోతోంది. రూ.18 కోట్ల వ్యయంతో చేపట్టిన నిరంతరాయ మంచి నీటి సరఫరా పనులన్నీ పూర్తయ్యాయి. తద్వారా తెలుగు రాష్ట్రాల్లోనే ఎక్కువ ఇళ్లకు 365 రోజులపాటు తాగునీటిని అందించిన ఘనత కరీంనగర్ కార్పొరేషన్ కు దక్కబోతోంది. ఈ కార్యక్రమం అనంతరం కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమ్మర్ వాడి హైస్కూల్ కు చేరుకుని స్మార్ట్ డిజిటల్ క్లాస్ రూంను ఆరంభిస్తారు. అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు.

బహిరంగ సభ అనంతరం నేరుగా కరీంనగర్ బైపాస్ రోడ్డులోని డంప్ యార్డ్ ను సందర్శిస్తారు. అక్కడి నుండి నేరుగా హెలిప్యాడ్ వద్దకు చేరుకుని హైదరాబాద్ వెళతారు. సాయంత్రం 4 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాష్ట్ర విద్యుత్ శాఖ, మున్సిపల్ శాఖలపై ఉన్నతాధికారులతో కలిసి సమీక్షిస్తారు. అనంతరం తిరిగి ఢిల్లీ బయలుదేరి వెళతారు.

# ప్రపంచానికి మార్గదర్శిగా భారత్

(మొదటి పేజీ తరువాయి..)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, సరైన సమయంలో సాంకేతికత అందిపుచ్చుకోవాలని సూచించారు. జనాభా వైవిధ్యం, సుస్థిర వృద్ధిరేటు, పటిష్టమైన విధానాలతో పాటు సరైన నాయకత్వంతో ఇండియా బ్రాండ్ బలంగా ఉందని పేర్కొన్నారు. దావోస్‌లో మూడో రోజు సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎపి బృందం ప్రఖ్యాత కంపెనీల సిఇఒలు, సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. భారత దేశం బ్రాండ్ ఇప్పుడు చాలా స్టాం÷-రగ్ గా ఉందని, దావోస్ లో వివిధ రాష్ట్రాలు పెట్టుబడుల కోసం పోటీపడుతున్నాయని తెలియజేశారు. దేశం కోసం అందరం కలిసి పని చేస్తున్నామని, సిఎంలుగా వేర్వేరు పార్టీలకు చెందినా, ప్రజల కోసం ఐక్యంగా ఆలోచిస్తామని బాబు వివరించారు.

మేమంతా వేర్వేరు రాజకీయ పార్టీలకు చెందిన వారిమైనప్పటికీ భారత్ కోసమే పని చేస్తున్నామన్నారు. తాము దావోస్ నుంచి టెక్నాలజీని తీసుకెళ్లడానికి రాలేదని, ప్రపంచానికే మా దేశం టెక్నాలజీని అందజేస్తోందని, అది మా భారతీయుల సత్తా అని ప్రశంసించారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోందని, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ విశేష కృషి చేస్తోందని బాబు స్పష్టం చేశారు. దాదాపు అన్ని టెక్ కంపెనీల సిఇఒలు భారత సంతతికి చెందినవారే ఉన్నారని, సాంకేతికతను ముందుగా అందిపుచ్చుకున్న దేశంగా భారత్ ప్రయోజనాలు పొందుతోందన్నారు.

వ్యాపార దక్షత, నైపుణ్యాలు ఉన్న యువత, జనాభా ఎక్కువగా ఉండటం భారత్ కు వరాలని సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచం మొత్తానికి ఇండియా సేవలందిస్తోందని, ప్రపంచంలో అన్ని ప్రాంతాల ప్రజలకు అత్యంత ఆమోదయోగ్యులు భారతీయులే ఉన్నారని చంద్రబాబు తెలియజేశారు.

## కృష్ణా జలాల కేటాయింపు వ్యవహారం




సంబంధించి మూడు రాష్ట్రాల మధ్య పంపకాలు 2014కు ముందే పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర విభజన తర్వాత ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంపకాల వ్యవహారాన్ని తేల్చాలని 2023 అక్టోబరులో కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. అంతకుముందే తెలంగాణ ప్రభుత్వం కృష్ణా ట్రైబ్యునల్‌ను ఆశ్రయించింది. తెలంగాణ భూ భాగంలోనే కృష్ణా నది ఎక్కువగా ప్రవహిస్తోందని.. అందుకని తెలంగాణకు కృష్ణా జలాల్లో 70 శాతం వాటా ఇవ్వాలని ట్రైబ్యునల్‌ను కోరింది. లేదంటే వ్యవహారం తేలే వరకు రెండు రాష్ట్రాలకు 50శాతం చొప్పున నీటి కేటాయింపులు చేయాలని ట్రైబ్యునల్‌లో తెలంగాణ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై విచారణ కొనసాగుతుండగానే మరోసారి కృష్ణా ట్రైబ్యునల్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ప్రత్యేకంగా ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ విషయాన్ని ప్రస్తావించింది. ఫిబ్రవరి 19 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకుముందే తాము దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై వాదనలు విని తీర్పు ఇవ్వాలని ఏపీ కోరింది. అందుకు అనుగుణంగా స్పందించిన ధర్మాసనం.. ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2 గంటలకు వాదనలు వింటామని తెలిపింది. ఆ మేరకు తెలుగు రాష్ట్రాలు, కేంద్రం సిద్ధంగా ఉండాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## మేయర్, డిప్యూటీ మేయర్‌లపై అవిశ్వాస తీర్మానం

**హైదరాబాద్,జనవరి 23( వెలుతురు):**

మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాస తీర్మానంపై శనివారం పార్టీ మీటింగ్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కలిశారు. కమిషనర్‌ను కలిసి హైదరాబాద్‌లోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై నేతలు వినతిపత్రం సమర్పించారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌తో గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు భేటీ అయ్యారు. కేవలం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను మాత్రమే ఛాంబర్ లోపలకు కమిషనర్ అనుమతించారు. ఛాంబర్ బయటనే బీఆర్ఎస్ కార్పొరేటర్లు వెయిట్ చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... నగరంలో ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చామన్నారు. స్ట్రీట్ లైట్స్ ఎక్కడ వెలగట్లేదు, రోడ్లు సరిగ్గా లేవు అని చెప్పారు.్గ ÷÷-ల ఓవర్లపై నిర్మాణాలు ఆగిపోయాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది ఏ పనులు చేయకపోయినా తాము సైలెంట్‌గా ఉన్నాం.. ఇకనుంచి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. లక్షల సంఖ్యలో రేషన్ కార్డుల అప్లికేషన్లు వచ్చాయి.. దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులకు సంబంధించిన ప్రోటోకాల్‌ను ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యేలకు చెప్పకుండానే శంకుస్థాపనలు ఎలా చేస్తున్నారని నిలదీశారు. అధికారులు తమ ఫోన్లు ఎత్తడం లేదు.. తమ నెంబర్లు బ్లాక్ చేస్తున్నారని ఆరోపించారు. వైకుంఠ ధామాల నిర్మాణాలు మధ్యలో ఆగిపోయాయని చెప్పారు. ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా ఇన్నిరోజులు తాము ఎలాంటి ఆందోళన చేయలేదని అన్నారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో తమ పార్టీ సభ్యులే మెజార్టీ సంఖ్యలో ఉన్నారు.. అయినా తమ సభ్యుల ప్రశ్నలు ఎందుకు పట్టించుకోవడం లేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.

# టిఎస్పీ ఇంజనర్స్ అసోసియేషన్-2025 డైరీ ఆవిష్కరణ

- ఉప ముఖ్యమంత్రి భట్టి





**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 23:**
ఖైరతాబాద్ లోని ది ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ భవనంలో గురువారం తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్అసోసియేషన్ 2025 డైరీ ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు , ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హాజరై ప్రసంగించారు, అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, వివిధ జిల్లా నుంచి వచ్చిన విద్యుత్ శాఖ సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొన్నారు,

## మందకృష్ణ మాదిగ గారిని ఘనంగా సత్కరించిన అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 23:**
మందకృష్ణ మాదిగ గారికి సన్మానం ఎస్సీ వర్గీకరణ సన్నాహక సమావేశానికి ఆదిలాబాద్ జిల్లాకు వచ్చిన మందకృష్ణ మాదిగ గారిని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఘనంగా సత్కరించారు జిల్లాకు వచ్చిన మందకృష్ణ మాదిగ ఎమ్మెల్యే ఆహ్వాన మేరకు ఏమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో కలిశారు ఈ సందర్భంగా వర్గీకరణతో పాటు జిల్లాకు సంబంధించిన రాజకీయ అంశాలపై కొద్దిసేపు చర్చించారు జిల్లాకు చెందిన ప్రైవేట్ అధ్యాపకులు ఆయన కలిసి వినతిపత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి, MRPS నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ ఆశ్రమం లో ఆల్పాహారం, పండ్ల పంపిణీ

వెలుతురు, వనస్థలి పురం, జనవరి 23:
వనస్థలి పురం లోని హెల్పింగ్ హాండ్స్ యూత్ వ్యవస్థాపకుడు కే.బాలాజీ గౌడ్ అధ్వర్యంలో గురువారం నాడు ఉప్పల శ్రీశైలం 5వ వర్దంతి కార్యక్రమం ను నిర్వహించారు , ఈ సందర్భంగా ఉప్పల శ్రీశైలం కుటుంబ సభ్యులు వనస్థలిపురంలోని శాంతి నికేతన్ ఫౌండేషన్ (మెంటల్లి హ్యాండికప్పెడ్)లో దాదాపు 55 మందికి అల్పాహారం,పండ్లు పంపిణీ చేశారు, అలాగే ఎవరైనా దాతలు పుట్టిన రోజులు,వివాహ వార్షికోత్సవాలు మరియు ప్రత్యేక వేడుకలు అనాథ శరణాలయంలో జరుపుకోని అనాథలకు అండగా నిలిచేందుకు సహకారం అందించాలని అనాథ ఆశ్రమం నిర్వాహకుడు బాలాజీ గౌడ్ తెలిపారు,




## సర్టిఫికెట్ పోయినది

అంగిరేకుల సరిత తండ్రి మీనయ్య, గ్రామం గొడుకొండ్ల, మండలం చింతపల్లి, జిల్లా నల్గొండ. నేను చింతపల్లి నుంచి మాల్ కు ఆటోలో వస్తుండగా నా యొక్క ఏఎన్ఎం సర్టిఫికెట్ పోయిన్నాయి దొరికి నవారు ఈ ఫోన్ నెం. **9912065452** సంప్రదించగలరు.

# కథ చెప్పడంపై ఐఐఎంసీలో కార్యశాల

# గొప్ప కథల గుట్టు విప్పనున్న సరస్వతీ బుయ్యాల

**ఐఐఎంసిలో సరస్వతి బుయ్యాల నేతృత్వంలో జరుగుతున్న స్టోరీ టెల్లింగ్ వర్క్‌షాప్‌లో ప్రసిద్ధ చిత్రాల రహస్యాలు**

**ఆకర్షణీయమైన కథల ద్వారా పెట్టుబడిదారులు, నిర్మాతలను ఆకర్షించడానికి, ప్రపంచ సంబంధాలను ఏర్పరచుకోవడానికి ఔత్సాహిక ఫిల్మ్ మేకర్స్, క్రియేటర్స్‌కు సాధికారత కల్పించనున్న కార్యశాల**



**పిఐబీ ఢిల్లీ వెలుతురు 23 జనవరి 2025:**
వేవ్స్ 2025 ఆధ్వర్యంలో క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ సీజన్-1లో భాగంగా యానిమేషన్ ఫిల్మ్‌మేకర్స్ పోటీ నిర్వహిస్తున్న డ్యాన్సింగ్ ఆటమ్స్... గురువారం రోజున న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ (ఐఐఎమ్‌సీ)లో స్టోరీ టెల్లింగ్ కార్యశాలను నిర్వహించింది. ప్రఖ్యాత రచయిత-దర్శకురాలు సరస్వతి బుయ్యాల ఈ ఆసక్తికరమైన సెషన్‌కు నేతృత్వం వహించారు. ఔత్సాహిక ఫిల్మ్‌మేకర్స్ తమ కథలతో పెట్టుబడిదారులు, నిర్మాతలను ఆకర్షించగల నైపుణ్యాలను సాధించేలా వారిని సన్నద్ధం చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు.

**డిజైన్ ఇన్ ఇండియా, డిజైన్ ఫర్ ది వరల్డ్ దార్శనికతకు అనుగుణంగా...**

గేమింగ్, యానిమేషన్ అలాగే ఫిల్మ్ మేకింగ్ వంటి సృజనాత్మక రంగాల్లో అభివృద్ధి చెందుతున్న ఉద్యోగాలు, పెరుగుతున్న అవకాశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన 114వ 'మన్ కీ బాత్' ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించారు. సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న 'క్రియేట్ ఇన్ ఇండియా' పోటీల్లో పాల్గొనాలని ఆయన సృజనకారులను కోరారు. వీటిని "డిజైన్ ఇన్ ఇండియా, డిజైన్ ఫర్ ది వరల్డ్" అనే విస్తృత దార్శనికతకు అనుగుణంగా వివిధ రంగాల్లో ప్రతిభను, ఆవిష్కరణలను పెంపొందించే లక్ష్యంతో రూపొందించారు.

**కార్యశాల గురించి**

ఆకర్షణీయంగా ఒక కథనాన్ని రూపొందించే ఆచరణాత్మక విధానాలనూ, కథను నిర్మాతల వద్దకు తీసుకుపోవడం, శక్తిమంతంగా లాగ్ లైన్ ను తీర్చిదిద్దడం, పాత్రల చిత్రణ, పిచ్ డెక్స్ తయారీ వంటివాటి ద్వారా దర్శకులు తమ దృక్పథాన్ని బలంగా చెప్పడానికి అవసరమైన అంశాలను ఈ కార్యశాలలో అందించారు.

## పదేళ్లు పడుకుని ఇప్పుడు విమర్శలా

**బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల**

**యాదగిరిగుట్టజనవరి 23( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని చూస్తుంటే బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. గతంలో ఒక్క కార్డు కూడా ఇవ్వలేని వారు ఇవ్వాళ ప్రజల పేరుతో మొసలి కన్నీరు కారుస్తున్నారని, పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేని సిగ్గులేని నేతలు గ్రామసభలకు అడ్డతగులుతున్నారని మంత్రి ఘాటుగా స్పందించారు. దీక్షలు, నిరసనల పేరుతో అడుగడుగునా అడ్డం పడుతున్నారని తుమ్మల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంస పాలనకు గురైన రాష్ట్రాన్ని ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. అందుకే తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణమాఫీ చేసినట్లు చెప్పుకొచ్చారు.అన్నదాతలకు మేలు చేస్తుంటే నల్లగొండలో రైతు దీక్ష చేస్తున్నారంటూ మంత్రి తుమ్మల నిప్పులు చెరిగారు. నల్లగొండ రైతు దీక్ష చేయాలని భావిస్తున్న బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని మంత్రి నిలదీశారు. జనవరి 26 నుంచి అన్నదాతలకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు మంత్రి తుమ్మల మరోసారి గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును తాకట్టుపెట్టి కొంతమంది రైతులకు రైతు బంధు వేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో దొడ్డు బియ్యం మాఫియా ఉందని, అందుకే ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకువస్తారని మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జనవరి 23:**
గురువారం రోజున ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఖైరతాబాద్ లోని అర్హతలకు వచ్చిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# సంపాదకీయం..

## బడ్జెట్ ప్రజల ఆకాంక్షలు అందుకునేనా ?

మరికొన్ని రోజుల్లో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఫిబ్రవరి1న బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్ మరోమారు సిద్దంగా ఉన్నారు. ఎప్పటిలాగే ఈ సారి బడ్జెట్ సమావేశాలు ఉంటాయా లేక మరేమైనా అద్భుతాలు ఉంటాయా అన్నది ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఇన్‌కమ్ ట్యాక్స్, జిఎస్టీ, నిరుద్యోగం, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల వంటివి దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ఈ క్రమలంఓ అధికార, విపక్షాలు బాధ్యతగా ముందుకు సాగాల్సిన సమయమిది. పార్లమెంట్ అనగానే విమర్శలు, ప్రతి విమర్శలతో కాలయాపన చేయడం, వాకౌట్లు చేయడం, ఆందోళనలకు దిగడం సరికాదు. మారుతున్న కాలానుగుణంగా ప్రజల అవసరాల మేరకు ప్రతిపక్షాలు ఆయా అంశాలపై చర్చలు జరిగి ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టే ప్రయత్నాలు చేయాలి. పార్లమెంటులో ఒకకో సమస్యపై చర్చకు ఒక్కో విధానం ఉంది. అంతేతప్ప తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా విపక్షం వ్యయహరించరాదు. ఇక అధికార పక్షం కూడా తామంతా గత పదేళ్లుగా బ్రహ్మాండంగా పనిచేశామని, భారత్‌ను ఉద్ధరించామన్న ధోరణి నుంచి బయటపడాలి. ప్రజలు ఏం కోనుకుంటున్నారో గుర్తించాలి. అంతర్గత చర్చలకు అవకాశం ఇవ్వాలి. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతున్నా..ప్రజల్లో మాత్రం వికసిత జీవితాలు కనిపించడం లేదు. గత **20** ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం బలంగా ఉంది. పేదల అభివృద్ది అటేనే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే పేదలు బాగుపడాలి. కానీ పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. మధ్యతరగతి ప్రజలు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ది చెందిందో చర్చించాలి. ధరల పెరుగుదలను చూస్తుంటే ప్రబుత్వాలు ఎంత అధ్వాన్నంగా పాలన చేస్తున్నాయో గమనించాలి. నిత్యాసవర ధరలు, ఔషధాల ధరలు అడ్డదిడ్డంగా పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పడం కన్నా, గ్రామాలకు వెళ్లి నిరూపించాలి. ఎంపిలు దూడూ బసవన్నల్లాగా తలూపకుండా సమస్యల పై చర్చించాలి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, సకాలంలో రుణాలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అందుకే బడ్జెట్‌లో విస్తృత చర్చ జరగాలి. అలాగే సామాన్యులు బతకడమెలా అన్నది పాలకులు ఆలోచించినప్పుడే దేశ ఆర్థికవృద్ధి సాధ్యం కాగలదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగి నప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించ బోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొంటూ..రాజకీయ పబ్బం గడుపుతున్నారు. విజన్ డాక్యుమెంట్ల పేరుతో ఇంకెంతోకాలం వంచించలేదు. **2047** నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్న వారు అందుకు తగ్గట్లుగా ప్రణాళికలు సిద్ధంచేయాలి. గత పదేళ్లలో **25** కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే **80** కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ మోతలను సంస్కరించాలను కోవడం లేదు. ఆదాయపన్నును పరిశీలించడం లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో చర్చించాలి. కేవలం లెక్కలు చెప్పి బుకాయించడం కుదరదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గుర్తించాలి. అధికారులు వేసే లెక్కలకు తలూపడం కాకుండా క్షేత్రస్థాయి సమస్యలను చర్చించినప్పుడే వికసిత భారత్ సాధ్యం కాగలదు. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా **40** వేల కోట్ల నుంచి లక్షా **70**వేల కోట్ల వరకు చూసి మురిసిపోతున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించినా, జిఎస్టీ లాంటి పన్నులు మోత మోగిస్తున్న తీరు ప్రజల దివాళాను సూచిస్తోంది. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో జీవిస్తున్నారు. మంచి రోజులు వస్తాయన్న నమ్మకంతో బతుకుతున్నారు. అలాంటి వారికి బడ్జెట్ స్వాంతన కావాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావాలి. బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఇవన్నీ కూడా బడ్టెట్ పద్దుల్లో చర్చించాల్సి ఉంది. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఏసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే **2047** నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. అప్పుడే సామాన్యులకు అండగా ప్రభుత్వం ఉందన్న నమ్మకం కలుగుతుంది.

# బాలికలకు భరోసా నిస్తుందా.. జాతీయ బాలికా దినోత్సవం




**జాతీయ బాలికా దినోత్సవం( నేషనల్ గర్ల్ చైల్డ్ డే) ప్రతి సంవత్సరం జనవరి 24న నిర్వహించడం జరుగుతుంది. ఈ రోజున సమాజంలోనీ బాలికల సంరక్షణ, వారి హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై సభలు సమావేశాలు జరిపి అవగాహన కల్పిస్తారు.**

### జాతీయ బాలికా దినోత్సవం లక్ష్యాలు:

బాలికలకు ఉన్న హక్కుల గురించి అవగాహన కల్పించడం, అందరితో సమానంగా బాలికలకు అవకాశాలు కల్పించడం, లైంగిక ప్రాతిపదికతో కూడిన వివక్షతలను తొలగించడం జాతీయ బాలిక దినోత్సవం లక్ష్యాలలో ముఖ్యమైనవి.

ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. ఆడపిల్ల పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వాటిని నిర్మూలించి సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి, బాలికలకు రక్షణ కల్పించడం, వారిలో ఆత్మవిశ్వాసం పెరిగేలా చూడాలి. లింగ వివక్ష లేని సమాజం కోసం కృషిచేయడం వంటి లక్ష్యాలతో ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం "నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్" పేరుతో ఒక కార్యక్రమం రూపొందించింది. అందులో భాగంగా 2008 లో భారత స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది. ఆ రోజు నుండి ప్రతి సంవత్సరము జనవరి 24వ తారీఖున జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా బాలికల విద్య, ఆరోగ్యం, పోషకాహారం, బాల్య వివాహాల నియంత్రణ, అక్రమ రవాణా, మొదలైన అంశాలపై అవగాహన కల్పించాలని నిర్ణయించి భారత దేశ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అయితే బాలికలకంటూ ఒక రోజు మొక్కుబడిగా జరపడం మాత్రమే కాకుండా వారి నిజమైన అభివృద్ధికి తోడ్పడేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి. అందుకుగాను బడ్జెట్‌లో కేటాయింపులు కూడా పెంచాలి. ఆడపిల్లలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలి. స్త్రీల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ప్రాధాన్యత ఇచ్చి వారి భద్రతకు భరోసా ఇవ్వాలి. సమాజంలో బాలికలు ఎదుర్కొనే సమస్యల గురించి ప్రజల్లో అవగాహన పెంచాలి. నేడు దేశవ్యాప్తంగా లింగ వివక్ష, విద్యలో అసమానత, పోషకాహార లోపం, అనారోగ్య సమస్యలు, బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా మొదలైన అంశాల మీద అవగాహనా కార్యక్రమాలు ఏర్పరచాలి. వాటి నివారణకు తగిన కార్యక్రమాలు ప్రకటించి అమలుకోసం తగిన యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలి. అదేవిధంగా సమాజంలో మహిళల పట్ల గౌరవం, హెూదా పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలి. వారి సాధారణ జీవితంలో ఎదుర్కొనే రకరకాలైన వివక్షతలను, దోపిడీని తొలగించాలి. శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక, రాజకీయ, క్రీడారంగాల్లో కీలకపాత్ర పోషించేలా బాలికలకు,స్త్రీలకు మరిన్ని అవకాషాలు కలిగించాలి. బాలికలకు సరైన విద్య అందించడం ద్వారానే మహిళల పురోభివృద్ధి సాధ్యమవుతుంది. బేటీ బచావో బేటి పడావో అనేది నినాదంగా కాకుండ ఆచరణలో సాకారమయ్యేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి.

### బాలికల చదువుకు ఆటంకాలు:

బాలికల విద్యా ప్రమాణాలు ఎక్కడైతే పెరుగుతాయో ఆయా సమాజాలలో మహిళల హెూదా గౌరవం పెంపొందుతుంది. మనదేశంలో గర్భస్థ శిశు వునుంచే బాలికలకు కష్టాలు ప్రారంభమవుతున్నాయి ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పిండ దశలోనే వారిని చిదిమేస్తున్నారు. చదువుకోవాలన్న ఉద్యోగాలు చేయాలన్నా వారికి అడుగడుగున అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. వరకట్నం పేరుతో గృహింసలకు గురి చేస్తూ హత్యలు సైతం చేస్తున్నారు. పురాణాలు ఇతిహాసాలు వేదాల నుండే "న స్త్రీ స్వాతంత్ర్య మార్హతి" అనే సామాజిక కట్టుబాట్లు పెట్టి స్త్రీని వంటింటికి, పడకింటికే పరిమితం చేశారు. వారి ఎదుగుదలకు అడుగడుగునా ఆటంకాలు కల్పించడం జరిగింది. భారతీయ సమాజంలో వేళ్ళూనికొని ఉన్న పురుషాధిక్య సంస్కృతి మహిళల అణిచివేతకు ప్రధాన కారణం అవుతుంది. వీటన్నిటికీ విద్య లేకపోవడమే ప్రధానమైన కారణం. బాలికలకు విద్య, వైద్యం, పోషకాహారం, న్యాయ సంరక్షణ వంటి కనీస హక్కులు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైనటువంటి చర్యలు తీసుకొని అవి సక్రమంగా అమలు కావడానికి తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాల్సినటువంటి అవసరం ఉంది. ఇప్పటికీ పేద కుటుంబాలు సామాజిక, ఆర్థిక, వెనుకబాటుతనముతో ఇతర ప్రాంతాలకు వలస పోవడం జరుగుతుంది. దీంతో పిల్లల చదువులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఇంట్లో ఇంటి పని కారణంగా ప్రధానంగా బాలికల చదువు మీద ప్రభావం కలుగుతుంది. ఫలితంగా ఆడపిల్లలు తరచుగా బడి మానివేయడం జరుగుతుంటుంది. ఇప్పటికి కూడా ఆడపిల్లల చదువులకు ఖర్చు చేయడము అనవసరము అనే వివక్షపూరిత ధోరణి సమాజంలో ఉంది. మగ పిల్లల చదువుల కోసం ఎంతైనా ఖర్చు చేసే తల్లిదండ్రులు అదే ఆడపిల్లల వరకు వచ్చే వరకు వెనుకా ముందు ఆలోచించడం జరుగుతుంది. సమాజంలోని ఈ ధోరణులు బాలికల చదువులకు వారి ఎదుగుదలకు ఆటంకంగా పరిణమిస్తుంది. వారికి చిన్నతనంలోనే పెళ్లిళ్లు చేయడం, తల్లిదండ్రులు తమ సంతానంలో ఆడ, మగ వివక్ష పాటించడం, బాల కార్మికులుగా మార్చడం, ఇంటిపని ఆడపిల్లకే చెప్పడం, తల్లిదండ్రులు పనులకెళ్ళితే తమకన్నా చిన్నవారిని ఇంటివద్దే ఉండి చూసుకోవడం జరుగుతుంది. ఫలితంగా బాలికల విద్యకు ఆటంకలేర్పడుతున్నాయి. చదువుపై ఆసక్తి ఉన్నప్పటికీ తమ కుటుంబాల పేదరికం వల్ల ఉన్నత విద్యకు పంపలేకపోవడం జరుగుతోంది. పాఠశాలలో సరైన టాయిలెట్స్ సౌకర్యము లేకపోవడం, స్కూళ్ళు కాలేజీలలో నెలసరి సమయంలో ఆడపిల్లకు ఇప్పటికీ సరైన వసతులు లేవు. ఆడపిల్లలపై జరుగుతున్నటువంటి అఘాయిత్యాలు ఇవన్నీ కూడా బాలికల విద్యకు ఆటంకంగా పరిణమిస్తున్నాయి. డ్రాపౌట్ అవుతున్న పిల్లల్లో కూడా బాలికల సంఖ్యే ఎక్కువగా ఉంటుంది.

### బాలికల పట్ల వివక్ష:

పుట్టబోయే బిడ్డ ఆడ మగ తెలుసుకోవడానికి క్లినిక్ లలో గర్భధారణ సమయంలో చేసే లింగ నిర్ధారణ పరీక్షలని బ్యాన్ చేసినప్పటికీ దొంగ చాటుగా జరుగుతున్నాయి. వీటిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి పరీక్షలు చేసే వారిపట్ల ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. తమకు పుట్టబోయే బిడ్డ ఎవరో తెలుసుకొని ఆడపిల్ల అయితే అబార్షన్లు చేయించే పరిస్థితి ఇప్పటికీ కొనసాగుతున్నది. మగపిల్లాడు వంశోద్ధారకుడు అనే మూఢ నమ్మకం వల్ల మగ పిల్లాడికోసం తల్లిదండ్రులు గుట్టుచప్పుడుగా అబార్షన్లు చేయిస్తున్నారు. ఇది అసమ లింగ నిష్పత్తికి కారణమౌతుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం హర్యానా రాష్ట్రంలో ప్రతి 1000 మంది పురుషులకు 879 స్త్రీలు ఉన్నారు. ఇది మన దేశంలో అత్యల్ప లింగ నిష్పత్తి కలిగిన రాష్ట్రం అని చెప్పవచ్చు. అదేవిధంగా కేరళ రాష్ట్రంలో ప్రతి 1,000 మంది పురుషులకు ఒక వెయ్యి 84 మంది స్త్రీలు ఉన్నారు. ఇది అత్యధిక లింగ నిష్పత్తిని తెలియజేస్తుంది.

### ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు:

స్త్రీ పురుష వివక్షతను రూపుమాపడానికి ప్రభుత్వాలు సమాజంలో చైతన్యం తీసుకురావడానికి అనేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. ఆడబిడ్డ ఐనా, మగ బిడ్డ ఐనా సమానమనే భావన కలిగేలా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు చేయాలి. ఆడపిల్లల చదువుకు ప్రభుత్వాలు అనేక ప్రోత్సాహకాలని ప్రకటించాలి. తల్లిదండ్రుల ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తూ పట్టిష్టమైన చట్టాలని రూపొందించాలి, అవి సక్రమంగా అమలయ్యేలా చూడాలి. లింగ వివక్షతకు కారణం అవుతున్న లింగ ఆధారిత అబార్షన్లను నిషేధించాలి. సమాజంలో లింగ




సమానత్వాన్ని పెంపొందించే చర్యలు తీసుకోవాలి. సమాజంలో బాలికలు ఎదుర్కొనే అసమానతలను గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలి . బాలికల విద్య ప్రాధాన్యతను ప్రజలకు తెలియజెప్పడం. ప్రతి ఒక్కరిలాగే బాలికలకూ విలువ ఇచ్చి, గౌరవించడం, వారిపట్ల నెలకొన్న వివక్షను తగ్గించడం కూడా జాతీయ బాలికా దినోత్సవము కార్యక్రమము ముఖ్య ధ్యేయం. బాలికలపై సమాజ దృక్పథాన్ని, ఆలోచనా ధోరణులను మార్చడం, బాలికా శిశువుల భ్రూణహత్యలను నియంత్రించడం, జనాభాలో బాలికల నిష్పత్తి తగ్గిపోకుండా చూడటం వంటి అంశాలపై ప్రధానంగా చర్యలు తీసుకోవాలి. అడపిల్లల పై వేధింపులు నిత్యకృత్యం అయినాయి. సినిమాలు, సీరియల్స్ పాటల చిత్రీకరణ స్త్రీలను ఆటపట్టించే ద్వంద్వార్థాలతో వస్తున్నాయి. అసభ్యకర భంగిమలలో నృత్యాలు యువతను రెచ్చగొట్టేలా ఉంటున్నాయి. కుటుంబము అంతా కలిసి చూసేలా ఉండడం లేదు. సెన్సార్ అనేది నామమ మాత్రంగానే అయిపోయింది. ఇవన్నిటిని నియంత్రించాలి. మద్యం, గంజాయి, డ్రగ్స్ బారిన యువతే కాదు పాఠశాల స్థాయి విద్యార్థులు కూడా వీటి ప్రభావానికి గురౌతున్నారు. వీటివల్ల కూడా బాలికలపై లైంగిక దాడుల జరుగుతున్నాయి.

### చిన్నరులపై లైంగిక దాడులు:

దేశవ్యాప్తంగా చిన్నారులపై లైంగిక దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. 2018 సంవత్సరంలో జాతీయ నేర గణాంకాల సంస్థ విడుదల చేసిన లెక్కల ప్రకారం 2017లో పిల్లలపై లైంగిక దాడి ఘటనకు సంబంధించి ఫోక్సో చట్టం కింద 32,608 నమోదు కాగా, 2018లో 39,827 నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా 2018 లో 21,605 మంది పిల్లలపై లైంగిక దాడులు జరిగాయి. వీరిలో 21,401 బాలికలు కాగా 204 మంది బాలురు ఉన్నారు.

### బాలల హక్కులు ప్రధానంగా బాలికల హక్కుల పరిరక్షణకు ఉన్న చట్టాలు:

**1. లింగ నిర్ధారణ నిషేధ చట్టం- 1994:**

గర్భస్థ దశలో ఆడ శిశువుల హత్యలను నివారించేందుకుగాను ఈ చట్టాన్ని రూపొందించడం జరిగింది. తల్లికి లేదా బిడ్డ ఆరోగ్యానికి ప్రమాదం ఉందని లేదా జన్యు సంబంధిత వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని డాక్టర్లు అధికారికంగా గుర్తించిన సందర్భంలోనే గర్భస్రావానికి అనుమతి ఉంటుంది మిగతా ఏ ఏ కారణాలతో అయినా గర్భస్రావం చేయడం చట్టరీత్యా నేరం. స్కానింగ్ సెంటర్లు లేదా డాక్టర్లు ఈ రకమైన చర్యలకు పాల్పడకుండా నిరోధించేందుకుగాను పై చట్టం జిల్లా కలెక్టర్లకు పూర్తి అధికారాలు కల్పించింది.

2. బాలల న్యాయ(రక్షణ పరిరక్షణ) చట్టం– 2000: బాల బాలికలకు అన్ని రకాల రక్షణలో కల్పించేందుకు ఉద్దేశించిన చట్టం ఇది. బాలల న్యాయ కార్యక్రమము అనే పథకం కింద అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో అవసరం ఉన్న బాలలకు ఆశ్రయం కల్పించేందుకు పలు ఆశ్రమాలను ఈ చట్ట ప్రకారం ఏర్పాటు చేయడం జరిగింది.

**3. బాల్య వివాహ నిషేధ చట్టం- 2006:**

ఈ చట్టం ప్రకారం బాల్యవివాహాలు పూర్తిగా నిషేధం. వివాహ వయస్సు పురుషునికి 21 స్త్రీకి 18 సంవత్సరాలు. మైనర్ బాలికలను వివాహం చేసుకుంటే లక్ష రూపాయల జరిమానా లేదా రెండేళ్ల జైలు శిక్ష లేదా రెండు కూడా విధించవచ్చు. బాల్యవివాహాలను ఎవరైనా ప్రోత్సహించినా , కుదిర్చినా చేయించిన తల్లిదండ్రులు, సంరక్షకులు చట్టరీత్యా శిక్షించబడతారు.

**5. బాలలపై లైంగిక దాడుల నియంత్రణ చట్టం(పోస్కో చట్టము)- 2012:**

ఈ పోక్సో చట్టం మైనర్ బాలలపై జరిగే లైంగిక దాడులను అరికట్టుటకు రూపొందించడం జరిగింది. అసభ్య చిత్రీకరణ కోసం (పోర్నోగ్రఫీ) బాలలను ఉపయోగిస్తే ఈ చట్టం ప్రకారం ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తారు. రొండోసారి ఇదే నేరానికి పాల్పడితే ఏడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధిస్తారు. లైంగికంగా బాలలను వేధిస్తే ఐదేళ్లకు తగ్గకుండా జైలు శిక్ష నేర తీవ్రతను బట్టి ఈ శిక్షను ఏడేళ్ల వరకు కూడా పొడిగించవచ్చు. లైంగిక దాడికి పాల్పడితే యావజ్జీవ శిక్ష విధించడం జరుగుతుంది.

పిల్లలపై వేధింపులను ధైర్యంగా ఎదుర్కొనేందుకు దేశవ్యాప్తంగా బాధిత పిల్లలు లేదా వారి తరఫున పెద్దలు ఎవరైనా నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్ సిపిసిఆర్) వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయవచ్చు. అదేవిధంగా ఎన్నికలపై ఎటువంటి అత్యాచారాలు జరిగిన వేధింపులు జరిగినా 1098, 100 నంబర్లకు ఆచారం అందిస్తే సంబంధిత శాఖల అధికారులు తగు చర్యలు చేపడుతారు.



ఇంజమూరి రఘునందన్,
సెల్: 9866102962
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
బాలల హక్కుల సంక్షేమ సంఘం(

# ప్రభుత్వపథకాలకు అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలి

● కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి





**మేడిపల్లి, వెలుతురు:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ లోని శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రజాపాలన వార్డ్ సభ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో రేషన్ కార్డు అర్హులైన జాబితా ను ప్రకటించారు, అనంతరం కార్పొరేటర్ గారు మాట్లాడుతూ అర్హత వున్న ప్రతి ఒక్కరు రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇండ్ల కోసం వార్డ్ సభ లో దరఖాస్తు చేసుకోవడం జరిగింది, ఇంకా అర్హత కలిగిన వారు మున్సిపల్ కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మేయర్ అమర్ సింగ్, మున్సిపల్ కమీషనర్ త్రిల్లేశ్వర్ రావు గార్లు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, డివిజన్ కాలనీ ల అధ్యక్షాకార్యదర్శులు, కాలనీ వాసులు మహిళలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి పాలకవర్గం నిబద్ధతే నిదర్శనం





**శంకర్ పల్లి వెలుతురు జనవరి 23**
శంకర్ పల్లి పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించిన సాదారణ కౌన్సిల్ - సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పురపాలక లో అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి ఆదర్శప్రాయమని అన్నారు. అనంతరం ఐదేళ్ల కాలంలో శంకర్ పల్లి పురపాలకన్ని చైర్పర్సన్ , వైస్ చైర్మన్, కౌన్సిలర్ కౌన్సిల్ సభ్యులు అందరూ కలిసి కలిసికట్టుగా మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం పాలకవర్గ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. పాలకవర్గంలో గడిచిన ఐదేళ్లలో కొన్ని ఒడిదుడుకులు ఎదురైనా వాటన్నింటినీ అధిగమించి ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధిలో అన్ని మున్సిపాలిటీలకు దీటుగా ముందుకు నడిచారన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లకు శాలువా వేసి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ లో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**వెలుతురు, హయత్ నగర్, జనవరి 23:**
నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించిన హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి తదితరులు, హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ జననమే తప్ప మరణం తెలియని వీరుడు దేశ స్వతంత్ర ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించి నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వతంత్రాన్ని ఇస్తాను అనే నినాదాన్ని దేశం నలుమూలల వినిపించి గొప్ప వ్యక్తి స్వతంత్ర ఉద్యమానికి వేలాది మంది సైనికులని ఏర్పాటు చేసి భారతవనీలో దేశభక్తిని రగిలించి ఆజాద్ హిందూ ఫ్జౌ దళాన్ని స్థాపించినట్లుగా జీవన్ రెడ్డి తెలిపారు, అలాగే ఆంగ్లయ గుండెల్లో వణుకు పుట్టించిన భారతమాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అని దేశానికి చేసినా సేవలను ఎన్నటికీ మరువలేనివని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ ,డివిజన్ మాజీ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప , బీజేపీ నాయకులుపాండాల శ్రీధర్ ,జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పారంద మహేష్ ,డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి , బీజేపీ నాయకులు బొడ్డుపల్లి జనార్దన్ ,ఎర్ర శ్రీకాంత్ ,సురేష్ ,అరుణ్,బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు ఎర్ర ప్రేమ్, విష్ణు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ప్లాట్లు మరిచిపోండి ఇంటి స్థలాల జోలికి వస్తే అంతు చూస్తాం

● తమ ప్లాట్ పై దౌర్జన్యం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోండి

● బాధితులు శోభ, ధనుంజయ బాయ్ ల అవేధన



**బోడుప్పల్ వెలుతురు జనవరి 23:**
పైస పైస కూడబెట్టి పిల్లల భవిష్యత్ కోసం కొనుగోలు చేసిన ప్లాట్ (ఇంటి స్థలం) జోలికి వస్తే అంతుచూస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు జోక్యం చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు శోభ, ధనుంజయ బాయ్ లు ఆవేదన వ్యక్తం చేశారు. వివారాల్లోకి వెళితే బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 76/6,76/7,76/8 లో 1978 లో భూ పట్టా దారులు లే అవుట్ చేశారు. అందులో నుండి దయానంద్ అనే వ్యక్తి జీపీఏ చేసుకుని ప్లాట్ నెంబరు 180 శోభకు,109 ధనుంజయ బాయ్ లకు విక్రయించడం జరిగింది. అయితే పిల్లలు చదువుల కోసం భవిష్యత్తులో వారి పెండ్లిల ఖర్చుల కోసం పెట్టుబడిగా కొనుగోలు చేసిన వీళ్ళు వారి పిల్లలు విదేశాలలో ఉంటుండంతో అక్కడే పిల్లలతో కలిసి ఉంటున్నారు. ఈ క్రమంలో స్వదేశానికి వచ్చిన సందర్భంలో తమ ఇంటి స్థలాలు ఏలా ఉన్నాయో చూసుకునేందుకు గాను అక్కడికి వెళ్ళి చూడగా తమకు చెందిన స్థలంలో తాత్కాలిక షెడ్ వేసి ఉండడం చూసి ఇరుగు,పొరుగు వారిని అడగ్గా కాలనీకి చెందిన స్థలమని ఇది స్థలం అని మీరు ఇక్కడ నుండి వెళ్ళి పోవాలని లేనిపక్షంలో మీ అంతు చూస్తామని కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు.దీంతో చేసేదేమీ లేక సదరు వృద్ధ మహిళలు భూమి పట్టదారుల వారసులైన కొత్త నవీన్ యాదవ్ ను ఆశ్రయించి అతనికే ఏజీపీఏ చేశారు. దాంతో అతను సదరు స్థలం వద్దకు వెళ్ళగా అతన్ని కూడా కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు భయభ్రాంతులకు గురి చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో చేసేదేమీ లేక జరిగిన విషయంపై మేడిపల్లి పోలీసులను ఆశ్రయించగా బెదిరింపులకు పాల్పడిన ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

# స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేపట్టాలి

● రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్వీ యాదయ్య గౌడ్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 23:**
హైదరాబాద్ ఏసీబీ (ఆఫీస్ )బంజారాహిల్స్ కార్యాలయంలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేసిన తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులతో రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ , గురువారం నాడు యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ ఏసీబీ అధికారులకు స్టేట్ ఫైనాన్స్ కమిషనర్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదు చేశారు, ఈ ఫిర్యాదు ఆధారంగా సుమోటగా స్వీకరించి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు విచారణ చేయాలని డిమాండ్ చేసినట్లుగా సర్పంచుల సంఘం జాక్ రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్యగౌడ్ పేర్కొన్నారు,ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, కె శంకర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణ రావు ఆఫీసులో అధికారులు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటే 9% నుంచి 12% వరకు అధిక కమిషన్ డబ్బులు తీసుకొని బిల్లులు చెల్లిస్తున్నారని ఆరోపించారు, అలాగే కాంట్రాక్టర్ల బిల్లులను సకాలంలో చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు,ఈ విషయమై రాష్ట్ర ఎంపీలు ,ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు అనేక ఆరోపణలు చేస్తున్నారు మా సర్పంచులు కమిషన్లు చెల్లించే పరిస్థితుల్లో లేనందుకే మా బిల్లు ఇవ్వడం లేదని మండిపడ్డారు,కమిషన్లు వసూలు చేసే వారి పైన చర్యలు తీసుకొని మా తాజా మాజీ సర్పంచుల ఎస్ డి ఎఫ్ మన ఊరు మన బడి చెక్కులు జనరేషన్ ఐనాటిని ప్రభుత్వం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు ,

# మందకృష్ణకు మద్దతునిద్దాం - వర్గీకరణ సాధిద్దాం

## బీసీ నేత దరువు అంజన్న



**శంకర్ పల్లి వెలుతురు జనవరి 23**
ఆది జాంబవంతుని వారసులు ఈ దేశ మూలవాసులైన మాదిగలు వెనుకబడ్డ మాట వాస్తవమని బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న అన్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో అంజన్న మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉప కులాల బతుకుల్లో వెలుగులు నింపాలన్న ఆశయంతో 1994 లో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మొదలైన దండోరా ఉద్యమం నేటికీ 30 సంవత్సరాలు పూర్తి కావస్తున్నదని, ఇప్పటివరకు వేసిన అన్ని కమిషన్లు ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణ జరగవలసిందే అని చెప్పినప్పటికీ, సుప్రీంకోర్టు సైతం ఆగస్టు ఒకటో తారీఖున ఎస్సీ వర్గీకరణ జరగవలసిందని చెప్పినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ఇప్పటికీ అమలు చేయాలేదని అందుకే ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల మహాప్రదర్శనకు బీసీలుగా తరలిరావాలని దరువు అంజన్న పిలుపునిచ్చారు. ఉద్యమకారులు, కవి మోహన్ బైరాగి మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ప్రజాస్వామికమైన డిమాండ్ అని దానిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహా ప్రదర్శనకు ఎస్టీ, బీసీలు, ఓసీలు సైతం మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, శంకర్ పల్లి మండలం అధ్యక్షులు బండ్లగూడ శ్రీనివాస్, లక్ష్మణ్, సంజీవ్, రామ్ చందర్, మారయ్య మాదిగ, ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.



# జననం తప్ప మరణం లేని మహానీ యుడు 'సుభాష్ చంద్రబోస్'

## తెలంగాణ తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి.జె దశరథ్

**వెలుతురు, హైదరాబాద్ 23, జనవరి :**
జననం తప్ప మరణం లేని మహనీ యుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, దేశ స్వాతంత్ర్యం కోసం ఆ యన చేసిన సేవలు అమూల్యమై నవని తెలంగాణ తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి.జె దశరథ్ పేర్కొ న్నారు.

నేతాజీ జయంతి సందర్భం గా గురువారం నగరంలోని ఉన్న నే తాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అ ర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుభాష్ చంద్ర బోస్ స్వతంత్ర భారత సమరంలో కీలక పాత్ర పోషించారని, 1930లలో ఆయన గాంధీ మార్గాన్ని అనుసరిం చి దేశ స్వాతంత్ర్య పోరాటంలో పా ల్గొన్నారని చెప్పారు.

1938లో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నికైన నేతాజీ, దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడ్డారని తెలిపారు. 'ఆజాద్ హింద్ ఫౌజ్' ఏర్పాటు చేయడంతో అంతర్జాతీయస్థాయిలో నేతాజీకి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. నేతాజీ సైన్యం జపాన్ మద్దతుతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిందని వెల్లడించారు. నీ రక్తాన్ని నాకు ఇవ్వు.. నీకు నేను స్వేచ్ఛ ఇస్తా.. అంటూ నేతాజీ ఇచ్చిన నినాదం దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని మలుపుతిప్పిందన్నా రు. జననం తప్ప మరణం లేని మహనీయుడు, దేశం కోసం తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మ హానాయకుడు నేతాజీ అని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హుల జాబితాలు విడుదల చేయాలని వాగ్వాదం

- సంస్థాన్ నారాయణపురం గ్రామ సభలో అధిక సంఖ్యలో పాల్గొన్న లబ్ధిదారుల
- రాజకీయ పార్టీల మధ్య గందరగోళం



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 23:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రజా పాలనలో భాగంగా గురువారం రోజున గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామ సభలో అధికారులు ఇందిరమ్మ ఇల్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్న వారి జాబితాలను చదవడం జరిగింది. గ్రామస్తులు దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు చదవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారుల వివరాలతో కూడిన లిస్టులు చదవాలి అంటూ అధికారులతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. అనంతరం యాదాద్రి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు చేరుకొని ప్రజలతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా ప్రయత్నం చేస్తాం. అధైర్య పడొద్దు అందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లుకు అర్హులుగా గుర్తించిన నిరుపేదలకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. గ్రామంలో ని ప్రజలు కలెక్టర్ చెప్పిన మాటలు విని దరఖాస్తుల లిస్టులో పేరు లేని వారు మాత్రమే మళ్లీ అప్లై చేసుకుంటూ సూచించారు. ఈ ఎం.పి.డి.ఓ ప్రమోద్ కుమార్,మండల ఏ.ఓ, ఉపాధి హామీ పని ఏ.పీ.ఓ,సంస్థాన్ నారాయణపురం గ్రామ కార్యదర్శి,వివిధ పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులే

- అధిక ధరలతో ప్రజలపై పెను భారాలు మోపుతున్న పాలకవర్గాలు
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్
- ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి శిక్షణ తరగతుల ముగింపు సభ







**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 23** ప్రజలకు ఏ కష్టం వచ్చినా నికరంగా ప్రజా గొంతుకై నిలబడేది కమ్యూనిస్టులే అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. పల్లివాడ గ్రామంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాంస్కృతిక, నాటక శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై నిత్యం భారాలు మోపుతూ గ్రామీణ పేదలను ఓటు సరుకుగా మార్చుకుంటూ ఎన్నికల అనంతరం మోసం చేస్తున్నాయని అన్నారు. పోరాడనంతసేపు ప్రజలు బానిసలుగానే ఉంటారని, ప్రజలు చైతన్యవంతులు కావాలని అన్నారు. ఆదానీ,అంబానీ లాంటి కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ వారి స్వలాభాల కోసం ప్రభుత్వాలు నడపడం జరుగుతుందన్నారు. ప్రజల పక్షాన అనునిత్యం నిలిచి పోరాడేది సిపిఎం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ దక్కాలని రాజకీయాల కతీతంగా ఎంపిక చేయాలని అలా కాకుండా పక్షపాతంగా వ్యవహరిస్తే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. అనంతరం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో గొర్రెలు తిరగబడతాయి అని సామాజిక నాటకాన్ని ప్రదర్శించడం జరిగింది సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పావురాల మచ్చగిరి అధ్యక్షుడు జరిగిన ఈ బహిరంగ సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం జల్లల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మండల,కార్యదర్శి వర్గ సభ్యుడు మాజీ ఉపసర్పంచ్ కల్లూరి నాగేష్,ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వరు గోవర్ధన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటెపాక శివ కుమార్, ఈర్లపల్లి ముత్యాలు, నాయకులు కందుల హనుమంతు, సింగిల్ విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ,మాజీ శాఖ కార్యదర్శి జనపాల లక్ష్మణ్, కంబాలపల్లి మధు, బైకాని నర్సింహా,దండిగ నర్సింహా,జనపాల రమేష్, గట్టు ఉపేందర్, కళ్లెం మునేష్, కల్లూరి నర్సింహా, బైకాని స్వామి, బైకాని నర్మద, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తుర్క కాశ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన ఎస్కే బడేసాబ్



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు జనవరి 23:** తెలంగాణ రాష్ట్ర తుర్క కాశ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు సచివాలయంలో పౌరసరఫరాల,నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలంగాణ తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. గడిచిన 10 ఏళ్ల బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో తుర్క కాశ కార్మికులను పట్టించుకోలేదు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో తుర్క కాశ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి. ప్రజా పాలన భాగంగా నాలుగు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో మొట్ట మొదటి ప్రాధాన్యత తుర్క కాశ కార్మిక సోదరులకు ఇవ్వాలని. తుర్క కాశ కార్మిక సోదరులకు 45 సంవత్సరాల నిండిన వారికి పెన్షన్ మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరడం జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి తుర్క కాశ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తగిన పరిష్కారం చూపుతానని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుర్కకాశ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 23** మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం రామన్నపేటలో నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షులు మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో అగ్రగనుడు అలుపెరుగని పోరాటంతో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో మాతృభూమి సేవకై తన జీవితాన్ని అంకితం చేసినటువంటి సుభాష్ చంద్రబోస్ ని ఈ దేశ ప్రజలు స్ఫూర్తిదాయకంగా తీసుకొని ప్రతి ఒక్కరు దేశ సేవ కోసం ఎంతటి త్యాగానికైనా వెనకాడ వద్దని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఇంచార్జ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య. జిల్లా కార్యవర్గ సభ్యులు వనం అంజయ్య. బిజెపి సీనియర్ నాయకులు రాపోలు స్వామి, ధర్మరాజు, సత్తయ్య, బట్టే రమేష్, మల్లికార్జున చారి, బెల్లి లింగస్వామి యాదవ్, బెజ్జంకి శివకుమార్ చారి, దావునూరి అజయ్, రేపాక లింగస్వామి యాదవ్, సంతోష్ బొడ్డుపల్లి, సైదులు, వీరమల్ల గణేష్, మేడి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థలలోని ఆర్టిజన్ కార్మికులు రిలే దీక్ష





**యాదాద్రి భువనగిరి జిల్లా వెలుతురు జనవరి 23:** తెలంగాణ విద్యుత్ సంస్థలు లో పనిచేస్తున్న సుమారు 20 వేల ఆర్టిజన్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చెయ్యాలి అని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టిజన్స్ కన్వర్షన్ వెంటనే చేయాలి. స్టాండింగ్ ఆర్డను రద్దు చేయాలి. జే.ఎల్.ఎం, సబ్ ఇంజనీర్,జూనియర్ అసిస్టెంట్,ఆఫీస్ సబార్డునెటర్గా కర్వర్షన్ ఇవ్వాలి అని టి.వి.ఎ.సి జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తలపెట్టిన రిలే నిరాహార దీక్షలో భాగంగా నాలుగవ రోజు యాదాద్రి జిల్లా ఎస్.ఈ ఆఫీస్ ముందు ఆర్టిజన్ కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేయడం జరుగుతుంది. ఈ దీక్షలో భాగంగా జిల్లా చైర్మన్ బక్కనగారి బాలరాజ్, కన్వీనర్ యండి .హైమత్, కో చైర్మన్ సిలివేరు విజయ్ కుమార్, సభ్యులు కుసంగి శ్రీనివాస్, బత్తిని కర్ణ , కందాల మధు, కందాల దేవేందర్, బందెల మల్లేష్, కొంతం రంగారెడ్డి, బొడ్డు బిక్షం, కల్కూరి యాదగిరి, నాగటి స్వామి, వర్కాల వెంకటేశం , చింతకింది సురేష్ , బొడిగె బాల శంకర్, లొడంగి నరేందర్ కోర్పూరి మహేష్ ,బైరి కృష్ణ, బొల్లం సైదులు ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజాకలం దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

- పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలి
- పీఐబీ అదనపు డ్కెరెక్టర్ జనరల్ శృతి పాటిల్



**కవాడిగూడ వెలుతురు జనవరి 23 :**

పత్రికలు ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ(పీఐబీ) అదనపు డ్కెరెక్టర్ జనరల్ శృతి పాటిల్ అన్నారు. గురువారం కవాడిగూడ ప్రధాన రహదారిలోని పీఐబీ కార్యాలయంలో ప్రజాకలం దిన పత్రిక – 2025 క్యాలెండర్ను పత్రిక సంపాదకులు కలకొండ రామకృష్ణతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఐబీ అదనపు డ్కెరెక్టర్ జనరల్ శృతి పాటిల్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు ప్రతిబింబించే విధంగా వార్తా కథనాల ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలకు, ప్రజలు కష్టాలు, సాధక బాధల కథనాల ప్రచురితం ద్వారా ప్రభుత్వాలు స్పందించి ఆయా సమస్యలకు పరిష్కారం చూపే విధంగా ఉండాలన్నారు. ప్రజాకలం దిన పత్రిక ప్రజా సమస్యలకు... ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యకలాపాలు ప్రజలకు చేరే విధంగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఐబీ డిప్యూటీ డ్కెరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, మీడియా కమ్యూనికేషన్ ఆఫీసర్ వరగంటి గాయత్రి, ప్రాంతీయ దినపత్రికల సంపాదకులు షేక్ జాన్ షహిద్ (విశాలనేత్రం ),డా.. యాతాకుల అశోక్(చాటింపు ), నాగవరం శ్రీనివాస్(క్యాపిటల్ ఇన్ఫర్మేషన్), బి.రవికుమార్ (నిర్భయవార్త), రాజిరెడ్డి (సిద్దిపేటమిర్రర్), తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టిజెఫ్) రాష్ట్ర కార్యదర్శి ఇ.చంద్రశేఖర్, శేషగిరి రావు, కోటేశ్వర్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని5 వేల హార్దిక సహాయం అందజేసినఉప్పల లింగస్వామి



**వెలుతురు, సమస్థాన్ నారాయణపూర్, జనవరి 23:**
సమస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన వీరమల్ల యశోద అనారోగ్యం కారణంగా మృతి చెందింది ,ఆమె మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి వారి కుటుంబానికి అండగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు, యశోద మృతదేహాన్నికి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె కుటుంబానికి రూపాయలు హార్దిక సహాయం ఉప్పల లింగస్వామి అందించారు, ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ, బల్గురి శివ, బద్దుల యాదగిరి, మారగోని శంకర్, వీరమల్ల నరసింహ, సుక్క రాములు తదితరులు పాల్గొన్నారు.

## యశోద కుటుంబానికి అండగా 5 వేల ఆర్థిక సహాయం చేసిన రాపర్తి సురేశ్ గౌడ్



**వెలుతురు, సమస్థాన్ నారాయణ పూర్. జనవరి 23:**
సమస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన వీరమల్ల యశోద మృతికి సంతాపం ప్రకటించి మృతురాలి కుటుంబానికి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఆర్థిక సహాయం అందించారు, కాగా యశోద గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది ,వీరమల్ల యశోద మరణించిన విషయాన్ని తెలుసుకున్న రాపర్తి సురేష్ గౌడ్ మానవత దృక్పథంతో నిరుపేద కుటుంబానికి సహాయం చేయాలని 5000 రూపాయల సహాయాన్ని స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మృతురాలి కుటుంబానికి అందజేశారు, మృతురాలి దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు,ఈ కార్యక్రమంలో రాపర్తి కర్ణాకర్ గౌడ్,రాసాల వెంకటేశం ,ఉప్పల ఆంజనేయులు ,రాసాల విజయ్ ,వీరమల్ల జంగయ్య గౌడ్ ,వీరమల్ల అంజయ్య,వీరమల్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 23**
స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేకా అశోక్ రెడ్డి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జలల పెంటయ్య. సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్, జిఎంపిఎస్,గీత కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా, ప్రజానాట్యమండలి నాయకులు,బల్గూరి అంజయ్య కందుల హనుమంతు,నాగటి ఉపేందర్,కల్లూరి నాగేష్, జంపాల అండాలు,గొరిగే సోములు, నీల ఐలయ్య,వేముల సైదులు,మెట్టు శ్రవణ్ కుమార్, శానకొండ రామచంద్రం,అవనగంటి స్వామి,తాళ్లపల్లి జితేందర్,మునికుంట్ల లెనిన్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందించాలి

- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు






**జహీరాబాద్ వెలుతురు జనవరి 23:**
సంగారెడ్డి జిల్లా ఝరసంఘం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 4పథకాల అమలు కోసం నిర్వహించిన గ్రామ సభలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందజేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్నా పేరు రాని వారికి మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రతి దరఖాస్తునూ క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజి ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్ ,మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్ ,పట్టణ అధ్యక్షులు ఎజాస్ బాబా,నాగన్న పటేల్,విలాస్,సంగన్నా , బలరాజ్, ఫయాజ్,అతీక్,అజర్ ఉద్దీన్,సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి

- ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు నిరంతర ప్రక్రియ...
- జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నరసింహారెడ్డి...
- ఏఎంసీమాజీ వైస్ చైర్మన్ అక్బర్ హుస్సేన్...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 23:**
ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నరసింహారెడ్డి ఏఎంసీమాజీ వైస్ చైర్మన్ అక్బర్ హుస్సేన్, సీడీసీ డైరెక్టర్ జి. మల్లారెడ్డి మండలంలోని కొత్తూరు బి, బూచినెల్లి, శేఖాపూర్ తండా గ్రామాలను సందర్శించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఆహార భద్రత కార్డు, ఇందిరమ్మ ఇండ్లు లిస్టులో పేరు వచ్చిన వాళ్ళ దరఖాస్తు చేయనవసరం లేదని, రాని వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇది నిరంతర ప్రక్రియ అని ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల తహసిల్దార్, రూరల్ ఎస్సై, ఎంపీడీవో, గ్రామ ప్రత్యేక అధికారులు, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, జగన్మోహన్, నాగు చౌహన్, రవి చౌహాన్, ఖలీల్ దశరథ్, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ లో మాక్ పోలింగ్



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 23 :**
నారాయణఖేడ్ పట్టణం జూకల్ శివారులోని మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్లో గురువారం మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జనవరి 25 జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా స్టూడెంట్స్ లో లీడర్షిప్ క్వాలిటీస్ పెంచడానికి, ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ఆవశ్యకతను తెలియజేసేలా టీచర్లు స్టూడెంట్స్ ఎంకరేజ్ చేశారు. మాక్ పోలింగ్ ఎలక్షన్లలో భాగంగా ఒక సర్పంచ్, ఐదు వార్డులకు ఎన్నికలు నిర్వహించగా స్టూడెంట్స్ సర్పంచుకు వార్డు కౌన్సిలర్లకు నామినేషన్ దాఖలు చేశారు. మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని ఏటిపి ప్రతిభ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా టీచర్లు, స్టూడెంట్స్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్యక్రమంలో స్టూడెంట్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కిడ్నీ రాకెట్‌లో 8మంది దళారులు

**హైదరాబాద్,జనవరి 23( వెలుతురు):**
సరూర్‌నగర్ పరిధిలోని అలకనంద ఆస్పత్రి కిడ్నీ రాకెట్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఎనిమిది మంది దళారులను పోలీసులు గుర్తించారు. గత ఆరు నెలలుగా అలకనంద ఆస్పత్రిలో ఈ తతంగం నడుస్తున్నట్లు గుర్తించారు. బెంగళూరుకు చెందిన వైద్యుడు కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వైద్యుడితోపాటు మరికొంత మంది ప్రమేయం ఉందేమోనన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఆస్పత్రి నిర్వాహకుడు సుమంత్‌తోపాటు మరికొందరిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.

# నిజమైన అర్హులకు లబ్ధి చేకూరుతుంది

- పథకాలకు అర్హుల ఎంపిక ప్రక్రియ పై అపోహలు వద్దు
- మండల కాంగ్రెస్ యువనేత ప్రవీణ్ రెడ్డి




**జహీరాబాద్ వెలుతురు జనవరి 23:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా శ్రేయస్సుకై ప్రజా పాలన నడిపిస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఇందులో భాగంగా అసలైన అర్హుల ఎంపిక ప్రక్రియ కొరకు గ్రామసభలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ యువ నేత ప్రవీణ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామపంచాయతీలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్, ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు. గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారిలో ఎంపికైన వారి జాబితాను ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువనేత ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఎనగండ్ల గ్రామంలో 28 మంది పేదలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు ఎంపికవగా గ్రామస్తులు వారిని అర్హులుగా ఆమోదించారన్నారు. 165 నూతన రేషన్ కార్డులు, 470 ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను ప్రకటించామన్నారు. జాబితాలో పేరు రానీ వారి నుండి నూతన దరఖాస్తులు స్వీకరించామన్నారు. అర్హుల ఎంపికపై ఉన్న మార్గదర్శకాలలో ప్రజలకు ఉన్న అపోహలను నివృత్తి చేశామన్నారు. సాగు యోగ్యమైన ప్రతి గుంటకు ఎకరాకు ఒక పంటకు 6000 చొప్పున ఏడాదికి 12000 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతు భరోసా పై పలువురు రైతులు అనుమానాలు రేకెత్తించగా కేవలం ఇండ్లు, పార్కులు, పెట్రోల్ బంకులు, ఫంక్షన్ హాల్ లో వంటి నిర్మాణాలు చేపట్టిన భూములకు రైతు భరోసా వర్తించదని. ప్రస్తుతం బీడుగా ఉండి భవిష్యత్తులో వ్యవసాయానికి అనువుగా ఉన్న భూములకు సైతం రైతు భరోసా వర్తిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మురళి యాదవ్, నాయకులు రవితేజ, ఆకుల లింగం, బి కిష్టయ్య, దేశ బోయిన రమేష్, మన్నె కిష్టయ్య, మన్నే భూషణం, మంగలి నవోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులకే అందిన పథకాలు

- పథకాల అమలు పై స్పష్టమైన వైఖరి లేదు
- చేసిన దరఖాస్తులనే మళ్లీ చేయాలంటున్న అధికారులు
- ఎంపిక జాబితా ప్రకటించినా - అందులో కొందరికే ఇండ్లట
- సర్వేలన్నీ ఉత్తవేనా..?

**- ప్రజల ప్రశ్న**


మాందాపూర్ గ్రామసభలో అసలైన అర్హులకు లబ్ధి చేకూరలేదని అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

కొల్చారం, వెలుతురు న్యూస్ జనవరి 23:
అనర్హులకే పథకాలు అందాయని గ్రామ సభలలో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. మండలంలో మూడవరోజు గ్రామ సభలు యథావిధిగా కొనసాగాయి. మండల పరిధిలోని ఎనగండ్ల పంచాయతీలో మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్, మాందాపూర్ లో వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి ఆధ్వర్యంలో గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు పథకాలకు ఎంపికైన లబ్ధిదారుల జాబితాను అధికారులు ప్రకటించారు. ఈ పథకాలకు అర్హుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా లేదని పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. మాందాపూర్ లో తలారి కిష్టమ్మకు గుంట భూమి లేకపోయినా, 2023- 24 లో ఉపాధి పనులకు హాజరైనప్పటికీ ఇందిరమ్మ భరోసా కు తన పేరు ఎంపిక కాలేదని వాపోయారు. మరో వ్యక్తి కమ్మరి శేఖర్ కు సైతం గుంట భూమి లేకపోయినా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు ఎంపిక కాలేదన్నారు. అలాగే మంగలి పెంటమ్మకు రెండు ఎకరాల భూమి ఉండగా 2018లో రంగంపేట ఎస్బిఐ బ్యాంకు లో 54 వేల రుణం తీసుకున్నామని, ఇప్పటికీ రుణమాఫీ జరగలేదని మొరపెట్టుకున్నారు.
పథకాల అమలులో స్పష్టమైన వైఖరి లేదు
అనంతరం మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు పథకాల అమలులో అధికారులతో పాటు ప్రభుత్వానికి సైతం స్పష్టమైన వైఖరి లేదని విమర్శించారు. ఆనాడు హంగు ఆర్భాటంతో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారని, ఆ దరఖాస్తులను ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు ఇలా అధికార యంత్రాంగంతో సర్వే చేయించారన్నారు. వివరాలన్నీ నమోదు చేసుకొని అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి గ్రామ సభలలో తుది జాబితాను ప్రకటించారన్నారు. తీరా చూస్తే అసలైన అర్హులు తమకు లబ్ధి చేకూరలేదని ప్రశ్నిస్తే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలంటున్నారని ఎద్దేవా చేశారు. ఇదిలా ఉండగా గ్రామసభలలో ప్రకటించిన జాబితాలో ఒక్కో గ్రామంలో వందల సంఖ్యలో పేదలను ఇందిరమ్మ ఇళ్ళకు అర్హులుగా గుర్తించి, అందులో కొందరికి మాత్రమే ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పథకాలను అమలుపరిచి అసలైన అర్హులకు లబ్ధి చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### తలారి కిష్టమ్మ అభిప్రాయం



నా పేరు తలారి కిష్టమ్మ. నాకు గుంట భూమి లేదు. నేను ప్రతి ఏడాది కోపుల పనులకు పోతున్న. ఇప్పుడు కూడా ఊళ్లే ఈ స్కూల్లో చెట్లు పెడతానే ఉన్న. నాకు ఇందిరమ్మ భరోసా రాలేదు. అడుగుతే మల్ల దరఖాస్తు చేసుకోమంటున్నారు.
**- తలారి కిష్టమ్మ, మాందాపూర్**


యనగండ్ల గ్రామసభలో లబ్ధిదారుల జాబితా ప్రకటిస్తున్న అధికారి

# ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి వరం

- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు..

**జహీరాబాద్ వెలుతురు జనవరి 23:**
ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు ఝరసంఘం మండలానికి చెందిన 13 మంది లబ్ధిదారులకు గాను ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనా 3,55,500 రూపాయల విలువ గల చెక్కులను ఝరాసంగం మండల అధ్యక్షులు వెంకటేశంలతో కలిసి అందజేశారు. ఈ రోజు చెక్కులు అందుకున్న వారి వివరాలు: 1.వణంపల్లి గ్రామానికి చెందిన మహదేవ్ కి రూ.30,000లు, 2.కృష్ణపూర్ గ్రామానికి చెందిన పండరినాత్ కి రూ.6,000లు, 3.నర్సాపూర్ గ్రామానికి చెందిన మన్నెమ్మా కి రూ.13,000లు, 4.వణంపల్లి గ్రామానికి చెందిన మహదేవ్ కి రూ.15,000లు, 5.జీర్లపల్లి గ్రామానికి చెందిన అహ్మద్ కి రూ.6,000లు,6.ప్యారవరం గ్రామానికి చెందిన హరీన్ కి రూ.19,500లు, 7.ఎల్గోయి గ్రామానికి చెందిన మేహబూబ్కకి రూ.33,000లు, 8.చిలేమమిడి గ్రామానికి చెందిన ఖాజా మియకి రూ.33,000లు, 9.తుమ్మనపల్లి



గ్రామానికి చెందిన హన్మంత్ రెడ్డి కి రూ.60,000లు,10.జీర్లపల్లి గ్రామానికి చెందిన క్రాంతి కిరణ్ కి రూ.27,000లు,11.చిలేమామిడి గ్రామానికి చెందిన సంగప్ప కి రూ.15,000లు, 12.ఝరసంఘం గ్రామానికి చెందిన జావేద్ కి రూ.22,000లు,13.ఝరసంఘం గ్రామానికి చెందిన సమిఉద్దిన్ కి రూ.23,000లు యున్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకి మరియు మండల పార్టీ అధ్యక్షులుకి, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పండరినాత్, మాజీ ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, పట్టణ అధ్యక్షులు ఈజాస్ బాబా, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, గోపాల్ కృష్ణ , వెంకట్ రెడ్డి, శశికాంత్ రెడ్డి, బి వెంకట్ రెడ్డి , డాక్టర్ నాగన్న, సోహిల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబోస్ స్ఫూర్తి నేటి తరానికి అవసరం



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 23 :**
సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తి నేటి తరానికి అవసరమని మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ ఏటిపి ప్రతిభ అన్నారు.గురువారం చంద్రబోస్ జయంతి సందర్భంగా జూకల్ శివారులోని మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్లో టీచర్లు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి జయంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడుతూ దేశం నాకేమిచ్చింది అనే దానికంటే దేశానికి మనమేమి ఇచ్చామనేదాని గురించి నేటి సమాజం, యువత, స్టూడెంట్స్ ఆలోచించాలన్నారు.అనంతరం టీచర్లు స్టూడెంట్స్ కు సుభాష్ చంద్రబోస్ గొప్పతనాన్ని వివరించారు.

# తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన అనేది ప్రజల పాలన లాగా లేదని కాంగ్రెస్ పార్టీ పాలన లాగా ఉంది

- పంజాల అశోక్ గౌడ్ గజ్వేల్ మండల అధ్యక్షులు



**గజ్వేల్ వెలుతురు జనవరి 23:**
తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన అనేది ప్రజాపాలన కాదు అని కాంగ్రెస్ పార్టీ పాలన లాగా ఉన్నదని గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆరోపించారు గజ్వేల్ ఎంపీడీవో గారికి వినతి పత్రం అందజెత ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన అనేది ప్రజల పాలన లాగా లేదని కాంగ్రెస్ పార్టీ పాలన లాగా ఉందని ఆరోపించారు కనీసం పోటో కాల్ పట్టించకుండా స్థానిక ఎంపీ అయిన రఘునందన్ రావు గారి పోటో లెకుండా గ్రామ సభలు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే పతాకాలు వర్తింపజేయడం హేయమైన చర్య అని ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా,రేషన్ కార్డు అనేవి నిజమైన అర్హులైన నిరుపేదలకు వర్తింపజెయకుండా కాంగ్రెస్ కీ వత్త పడె నాయకులకు ఎకరాలా జాగ వుండి బంగ్లా లు వున్న నాయకులు కీ కె పథకాలు వర్తింపజెస్తురని ఆరోపించడం జరిగింది ఈ విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు వ్యవహరిస్తె తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ బండారి మహెష్, సీనియర్ నాయకులు పెండ్యాల శ్రీనివాస్,మండల నాయకులు కూర స్వామి ,భీం కూమార్, శాతం స్వామి,గణపతి, నరసింహ రెడ్డి,సత్యం, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణ బలిదానం చేసిన గొప్ప నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్

- నేతాజీ ఆశయాలు కొనసాగిద్దాం
- సుభాష్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పసుల నారాయణ ముదిరాజ్




**తూప్రాన్, వెలుతురు జనవరి, 23:**
దేశం కోసం ప్రాణ బలిదానం చేసిన గొప్ప నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలు కొనసాగిద్దాం అని సుభాష్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పసుల నారాయణ ముదిరాజ్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం తూప్రాన్ లో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జానకిరామ్ సి ఆర్ హాజరై మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ అజాది హింద్ ఫౌజ్ అనే ప్రత్యేక సైన్యం ను ఏర్పాటు చేసి బ్రిటిష్ వారిని గడగడ లాదించిన వీర దీరుడు అని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం వీరోచితంగా పోరాడి, దేశంలోని అనేక వ్యతిరేక శక్తుల అటకు కట్టించిన గొప్ప మహనీయుడి జయంతి వేడుకలు నిర్వహించుకోవడం మన అదృష్టం అన్నారు. వారి ఆశలు ఆశయాలు కొనసాగిద్దాం అని నినదించారు. అనంతరం సీనియర్ సిటిజన్, జ్యోతి విద్యాలయం అధినేత స్వర్గం వెంకట నారాయణ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా యావత్ దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ సెలవు దినం ప్రకటించాలని డిమాండ్ చేశారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని, పరాక్రమ్ దివస్ అని కూడా పిలుస్తారు, ఇది భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరైన సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జనవరి 23న జరుపుకుంటారనీ తెలిపారు. నిస్వార్థత మరియు త్యాగం: దేశం కోసం పోరాడటానికి అతను తన ఆశాజనక వృత్తిని మరియు సౌకర్యవంతమైన జీవితాన్ని విడిచిపెట్టినందున అతను నిస్వార్థతకు మరియు త్యాగానికి ఉత్తమ ఉదాహరణ. అతని త్యాగం ఇతరుల అవసరాలను వారి అవసరాలకు ముందు ఉంచడానికి ప్రజలను ప్రేరేపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం సత్తయ్య, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ సి ఆర్, చిన్నింగ్ మల్లిఖార్జున్ గౌడ్, బండ నాగరాజు యాదవ్, సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పసుల నారాయణ, ఉపాధ్యక్షులు ఎనరెల్లి సదానందం, గుమ్మడి జనార్దన్, స్వర్గం వెంకట నారాయణ, కౌన్సిలర్ మామిడి వెంకటేష్, తలారి మల్లేష్, కుమ్మరి రఘుపతి, ఏక్కల్ దేవ్ వెంకటేష్, ఆకుల శ్రీరాములు, మామిండ్ల యాదగిరి, తుమ్మల మల్లేష్, కోట్టముల ఉపేందర్, జంగం రాములు, పోతరాజు దన్ రాజు, బోల్లు వెంకటేష్, దాసరి ఆంజనేయులు, తలారి భాలేష్, జక్కాపురం శ్రీనివాస్, శాడ కోటేశ్వర్, బీయాని తిరుపతి రెడ్డి, పసుల సత్యనారాయణ, ఆర్కలి రాములు, అర్కలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఖాసింపూర్ గ్రామంలో అట్టహాసంగా 25వ పాత పంటల జాతర

**జహీరాబాద్ వెలుతురు జనవరి 23:**
డిడియస్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న 25వ పాత పంటల జాతర సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం ఖాసింపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. జాతరలో భాగంగా ఆటపాటలతో, విత్తనాలతో అలంకరించిన బండ్ల ఊరేగింపు గ్రామంలోని వీధి వీధి యందు కొనసాగింది. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ చిన్న, పెద్దలు అందరు జాతరలలో పాల్గోనడం సంతోషంగా ఉందని అన్నారు. ఊరిలో బర్రెలు, ఆవులు, ఎడ్లు, మేకలు, గొర్రెలకు డిడియస్ కెవికె తరపున టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువతకు ట్రైనింగ్ ఇస్తాము, ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తాము అన్నారు. కరోనా సమయంలో బలమైన తిండి తినక చాలా మంది ప్రాణాలు కోల్పోయినారని, మన పాత పంటల తిండి తిన్న వారు బలంగా ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. సర్కార్ ఎరువులు వేయకుండా పంటలు పండించుకోవాలి అని తెలిపినారు. మల్లేశం రైతు మాట్లాడుతూ డిడియస్ వారు ముందు చూపుతో మనకు చిరుధాన్యాలు పండించే విధానం గురించి



తెలియపరుస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక అవార్డులు డిడియస్ సంస్థకు వచ్చినాయి, కొర్ర, సామ, సజ్జ, తైద వంటి పంటలు రైతులందరు పండించాలి. 70% భూమిలో చిరుధాన్యాలు పండించాలి, వీటి వల్లన మంచి తిండి దొరుకుతుంది, ఆరోగ్యంగా ఉంటాము, భూమికి బలం వస్తుంది, వాతావరణాన్ని కాపాడినవరమౌతామని పేర్కొన్నారు. సర్కార్ మందులు వేసి పంటలు పండించడం వల్ల, ఆ తిండి తిని ప్రజలు అనేక రోగాలకు అనగా బిపి, షుగర్, గుండె జబ్బులకు గురి అవుతున్నారు. కావున రైతుబదరు సేంద్రీయ ఎరువులతో వంటలు పండించాలి అన్నారు. అనంతరం లచ్చమ్మ, డి డి ఎస్ కార్యకర్త మాట్లాడుతూ ఎనుకటి నుండి మేము పాత పంటలు పండిస్తున్నాము, మా అత్తమామలు మాకు నేర్పినారని, పెంట ఎరువులు వేసుకోని మన ఊరిలో పంటలు పండించాలి అని తెలిపినారు.ఈ కార్యక్రమంలో జాతర కోఆర్డినేటర్లు వినయ్ కుమార్, మంజుల, డిడియస్ సిబ్బంది అల్గోల్' చిన్న నర్సమ్మ, పూలమ్మ, అనుసూయమ్మ, విజయలక్ష్మి, చుక్కమ్మ, బాలయ్య, నర్సిములు, ప్రహ్లాద్, గ్రామ కార్యకర్తలతో పాటు డిడియస్ కెవికె పశు సంవర్ధక శాస్త్రవేత్త డా. కైలాష్ మద్నే పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని రేవంత్ రెడ్డి సర్కార్

- రాజకీయాలకు అతీతంగా పథకాలకు లబ్ధిదారుల ఎంపిక జరపాలి...
- ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, నాలుగు వందల ఇరవై హామీలు తక్షణమే అమలు చేయాలి...
- జహీరాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ డిమాండ్..





**జహీరాబాద్ వెలుతురు జనవరి 23:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని ఆనెగుంట గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాల అమలు కోసం నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని, రాజకీయాలకు అతీతంగా పథకాలకు లబ్దిదారుల ఎంపిక జరపాలని, ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు అందజేయాలని అన్నారు. పథకాలకు గతంలో దరఖాస్తు చేసుకోని వారికి, దరఖాస్తు చేసుకున్నా పేరు రాని వారికి మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. ప్రతి దరఖాస్తునూ క్షుణ్ణంగా పరిశీలించి అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజే యాలని అన్నారు. ముఖ్య మంత్రి గతంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల్లో నెరవేరుస్తామని చెప్పి ఏ ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయడం లేదని అధికారులను నిలదీశారు. ఇక నైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, నాలుగు వందల ఇరవై హామీలు తక్షణమే అమలు చేయాలని రెండు లక్షల వరకు ఉన్న రుణ మాఫీని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు తులం బంగారం, వృద్ధులు, వికలాంగులకు, వితంతువులకు పెంచుతామన్న పెన్షన్ ను వెంటనే పెంచి ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జగదీశ్వర్, గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గొల్ల జగన్నాథం, మాజీ విద్యా కమిటీ చైర్మన్ శేరి రాములు, నాయకులు కోమారి కిష్టయ్య, నాగన్ ఖేరి కిష్టయ్య, గంట శ్రీనివాస్, మహేష్, తట్టు మల్లేష్, గంటా వెంకటి , సుభాష్, సురేష్ ,కార్బరి గోపాల్, స్వామిదాస్ స్పెషల్ ఆఫీసర్ వంశీ, వ్యవసాయ విస్తరణ అధికారి శివ ప్రియ, పంచాయతీ సెక్రటరీ రాధిక రైతులు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భువన్ క్రికెట్ విజేతగా నిలిచిన ఉడ్బల్ జట్టు

- రన్నర్ కు ట్రోఫీతో పాటు రూ 25,000 వేలు నగదు అందజేత..
- రన్నర్ కు ట్రోఫీతో పాటు రూ 15,000 వేలు నగదు అందజేత..
- ముఖ్య అతిధిగా హాజరైన చిరాగ్ పల్లి ఎస్ ఐ రాజేందర్ రెడ్డి...

**జహీరాబాద్ వెలుతురు జనవరి 23:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామంలో జరుగుతున్న భువన్ క్రికెట్ టోర్నమెంట్ లో ఉడ్బల్ జట్టు ఫైనల్ మ్యాచ్ లో గెలిచి విజేత నిలిచింది. ఉడ్బల్ మరియు సత్వార్ జట్ల మధ్య జరిగిన పోటీలో మొదట బాటింగ్ చేసిన ఉడ్బల్ జట్టు నిర్ధారిత 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 85 పరుగులు చేసింది. 86 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన సత్వార్ జట్టు నిర్ధారిత 10







ఓవర్లలలో 8 వికెట్లు కోల్పోయి 76 పరుగులు మాత్రమే చేసింది. దింతో ఉడ్బల్ జట్టు 9 పరుగులతో విజయం సాధించింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ బైండ్ల నర్సిములు ఆధ్వర్యంలో నిర్వాహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిరాగ్ పల్లి ఎస్ ఐ రాజేందర్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఫైనలో గెలుపొందిన ఉడ్బల్ టీం కు 25,000 వేలు, రనర్ గా నిలిచిన సత్వార్ టీం కు 15,000 వేల రూపాయలు ఎస్ ఐ అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ చెంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బుచ్చనెల్లి మాజీ మాణిక్ రెడ్డి, తీన్మార్ మల్లన్న టీం జహీరాబాద్ ఇంచార్జ్ నర్సిములు పాల్గొన్నారు.

# "బడి మానేసిన పిల్లలు మళ్లీ బడిలోకి"





**జనగామ జిల్లా వెలుతురు జనవరి 23:**
జనగామ జిల్లా కేంద్రంలోని హనుమకొండ రోడ్డులో గల బెత్లెహేమ్ నగర్ లో చదువు మానేసిన సుమారు 20 మంది పిల్లలను బడిలో చేర్పించిన ఆపరేషన్ స్మైల్ 11 టీం, డి సి పీ యూనిట్, స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) సంస్థ . ఆపరేషన్ స్మైల్ - 11 లో భాగంగా తనిఖీలు చేస్తుండగా సుమారు 82 కుటుంబాలు గల కాలనీలో 70 మంది పిల్లలు గలరు. అందులో కొంతమంది మాత్రమే స్కూల్ కి వెళ్తున్నారు మిగతావారు వెళ్లకపోవడంతో 20 మంది పిల్లలను గుర్తించి వారిని దగ్గరలో ఉన్న రాజీవ్ నగర్ ప్రైమరీ స్కూల్లో చేర్పించడం జరిగింది. వీరందరూ కూడా సర్కస్ ఫ్యామిలీకి సంబంధించిన కుటుంబాలు కావడంతో జీవనోపాధి కోసం పిల్లలను చదువు మానిపించి సర్కస్ కి తీసుకెళ్తున్నారు అని తెలిపారు. పిల్లలేకపోతే మాకు జీవనోపాధి లేదని, మాకు ఏదైనా ఉపాధి కల్పిస్తే మేము మా పిల్లల్ని స్కూల్లో చేర్పించడానికి సిద్ధంగా ఉన్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్త పరచడంతో వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పిల్లలు బడిలో చేర్పించడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్నవారు జనగామ సి డబ్ల్యూ సి మెంబర్ శ్రీలత, జనగామ ఎస్ఐ శ్వేతా, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ రవికుమార్, జనగాం ఎంఈఓ రాజేందర్,డిసిపియు యూనిట్ ప్రణయ్,రంజిత్, లావణ్య, స్కోప్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మనోజ్ కుమార్,నాద్ర తబస్సుమ్ వివిధ పాఠశాలల హెచ్ఎంలు మల్లారెడ్డి,దివాకర్ రెడ్డి, శ్రీనివాస్, టీచర్స్ పద్మ, హరిత, అంగన్వాడి టీచర్ అనిత, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కుమారస్వామి, ఉమెన్ కానిస్టేబుల్స్ విద్య, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ జన్మదినోత్సవం సందర్భంగా పరాక్రమ్ దివాస్ వేడుకలు.




**కరీంనగర్ వెలుతురు జనవరి 23:**
యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ తీగలగుట్టపల్లి వారి అద్వర్యం లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి ని పురస్కరించుకుని పరాక్రమ్ దివాస్ నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సుభాష్ నగర్ గవర్నమెంట్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు యువతను ఉద్దేశించి మాట్లాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు మార్గదర్శి,నాకు రక్తాన్ని ఇవ్వండి,నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని దేశ ప్రజలను కోరి స్వాతంత్ర్య ఆకాంక్ష ను రగిల్చి , అడుక్కుంటే వచ్చేటి స్వాతంత్ర్యం వద్దు బ్రిటీష్ బలగాలకు లొంగకుండా పోరాడి సాధించే స్వరాజ్యమే ముద్దని దేశ ప్రజలకు సందేశం ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ నాయకులు తొర్తి శ్రీనివాస్, అరవింద్, శివకుమార్, రామకృష్ణ, అనిల్, ప్రమోద్, సురేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ కాలనీలోఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

స్వాతంత్ర్య సమర యోధుడు, సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను తిమ్మాపూర్ మండలం లోని రామక్రిష్ణకాలనీ గ్రామం సుభాష్ నగర్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక యువ నాయకులు కొమ్మెర రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యువత సన్మార్గం లో నడవాలంటే నేతాజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నాయకులు సూచించారు.

## రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉత్సాహంగా జరిగిన వ్యాస రచన పోటీలు





**అదిలాబాద్ జిల్లా వెలుతురు జనవరి 23:**
రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలు విద్యార్థులలో విషయ పరిజ్ఞానం పెంచుకోవడానికి దోహదపడతాయని అలాగే విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ఉపయోగపడతాయని రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు ఉపారపు సత్యరాజ్ అన్నారు. అంబేద్కర్ జీవిత చరిత్ర, భారత రాజ్యాంగం, స్వతంత్ర సమరయోధుల చిత్రాలకు సంబంధించిన అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం రోజున ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల్లో సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పించేందుకు రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని మండల విద్యాధికారి ఉదయ్ రావ్ ప్రధానోపాధ్యాయులు దేవిదాస్ అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాందేవ్, వినేష్,జయంతి, సొసైటీ సభ్యులు అతీష్ కాంబ్లె, చట్ల సంతోష్,సీఆర్పి సావీందర్ తదితరులు ఉన్నారు.

## ఆదిభట్ల లో రతన్ టాటా సేవలు చిరస్మరణీయం

### - మంత్రి వెంకట్ రెడ్డి

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, జనవరి 23:**
రతన్ టాటా యొక్క విశేషమైన దాతృత్వ ప్రయత్నాలను ఆదిభట్లలో ఒక అద్భుతమైన విగ్రహంతో మేము గౌరవిస్తున్నామనీ రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు, ఇక్కడి అభివృద్ధికి ఆయన చేసిన అపారమైన కృషిని గుర్తిస్తున్నామన్నారు, రతన్ టాటా కంపెనీలు ఇక్కడ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టి వేలాది మందికి ఉపాధి అవకాశాలను అందించాయని మంత్రి వెంకట్ రెడ్డి తెలిపారు, అలాగే వాటి ప్రభావానికి మరిన్ని కంపెనీలు కూడా వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం టాటా కంపెనీ సీఎస్ ఆర్ నిధులతో ఐటీఐ లను అప్‌గ్రేడ్ చేస్తున్నామని మరియు నైపుణ్య కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు,అందరికీ ఉజ్వల భవిష్యత్తును సృష్టించేందుకు మా ప్రభుత్వ నిబద్ధతతో పాటుగా చొరవ చూపుతోందని మంత్రి వెంకట్ రెడ్డి అన్నారు . ఇబ్రహీంపట్నం ప్రాంతంలో కనెక్టివిటీ మరియు ఆర్థిక వృద్ధిని పెంపొందించే ?25 కోట్ల విలువైన ఆదిభట్ల-మంగల్‌పల్లి రహదారికి గురువారం మంత్రి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి దావోస్ నుండి తిరిగి వచ్చిన తర్వాత రతన్ టాటా విగ్రహం కోసం చర్చించి స్థలాన్ని ఖరారు చేస్తామని మంత్రి వెంకట్ రెడ్డి ప్రకటించారు ,ఈ నివాళి రతన్ టాటా యొక్క నిస్వార్థ ప్రయత్నాలకు మరియు శ్రేష్ఠతను గుర్తించడానికి మా ప్రభుత్వం యొక్క అంకితభావానికి నిదర్శనమనీ మంత్రి వెంకట్ రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా నిర్మాణాల సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రతన్ టాటా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

## 24 జనవరి 2025 తేదీన దేశవ్యాప్తంగా AIOCD, దాని అనుబంధ సంఘమైన తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ (TTCDA) మరియు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా సంఘాలు నిర్వహిస్తున్న రక్తదాన డ్రైవ్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 23:**
ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (AIOCD) 24 జనవరి 2025, శుక్రవారం దేశవ్యాప్తంగా చారిత్రాత్మక రక్తదాన డ్రైవ్‌ను నిర్వహిస్తున్నది. దాని అనుబంధ సంఘమైన తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ (TTCDA) తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అదే తేదీన మెగా డొనేషన్ బ్లడ్ క్యాంపును నిర్వహిస్తున్నాయి. గరిష్ట సంఖ్యలో రక్తదానం చేసి అవసరమైన వ్యక్తులకు ఒకేరోజులో అత్యధిక మోతాదులో రక్తాన్ని సేకరించి అందించటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. దేశవ్యాప్తంగా భారీ ఎత్తున చేపడుతున్న ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు అయ్యే అవకాశం కలదు. జాతీయ సంఘం AIOCD స్వర్ణోత్సవ సంబరాలను మరియు జాతీయ సంఘ అధ్యక్షుడు కెమిస్ట్స్ ల ఆత్మబంధువు, ప్రియతమ నేత అయిన శ్రీ జె ఎస్ షిండే గారి 75వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ప్రణాళికాబద్ధంగా ఈ రక్తదాన డ్రైవ్ నిర్వహించంటం జరుగుతోంది ఇటువంటి మహత్తర సమాజ హిత కార్యక్రమంలో భాగస్వాములు కావాల్సిందిగా మేము మా స్నేహితులు, మా కస్టమర్లు, ఆఫీసు సిబ్బంది మరియు ఇతరులందరినీ ఆహ్వానిస్తున్నాము. రక్తదానం అనేది కేవలం దానము కాదు, రోగులకు




అవసరమైన రక్తాన్ని ఇవ్వడం అంటే వారి ప్రాణాన్ని కాపాడటమే. ప్రకృతి మనకు ప్రసాదించిన అత్యంత విలువైన రక్తాన్నిదానం చేసి ఓ మనిషికి జీవన దానం చేయడమే లక్ష్యం గా, మానవత్వంతో దేశవ్యాప్తంగా ఈ రక్తదాన డ్రైవ్ ను నిర్వహిస్తున్నాము. ప్రతి జిల్లాలో ప్రభుత్వం నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంకుల వద్ద 24 జనవరి 2025న ఈ రక్తదాన కార్యక్రమం జరుగుతోంది. హైదరాబాదు లో మన్సూరాబాద్ సహారా స్టేట్స్ కమ్యూనిటీ హాల్ నందు కింగ్ కోటి, అబిడ్స్ లోని కెమిస్ట్స్ భవన్ నందు ఈ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును నిర్వహిస్తున్నాము. AIOCD, TTCDA మరియు జిల్లా సంఘ జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ రక్తదాన శిబిరాలకు మద్దతు ఇచ్చే స్వచ్ఛంద సేవకులు, బ్లడ్ బ్యాంకులు, జిల్లా ప్రతినిధులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలుపుకుంటున్నాము ప్రజల్లో అవగాహన సృష్టించడానికి అత్యధిక మోతాదులో రక్తము సేకరించడానికి ప్రతి ఒక్కరిని ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావలసిందిగా ది తెలంగాణ కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్. శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి కే. శ్రీనివాస్ అభ్యర్థిస్తున్నాము అని తెలిపారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సహారా స్టేట్స్ మన్సురాబాద్ లో పాల్గొనవలసిందిగా జిల్లా అధ్యక్షులు డా,, పెండెం కృష్ణ కుమార్ అభ్యర్థించారు.

## జయంతే తప్ప, వర్ధంతి లేని ఏకైక మహోన్నతమైన నాయకుడు , ఫ్రీడమ్ ఫైటర్ మన నేతాజీ సుభాష్ చంద్రబోస్..






**కరీంనగర్ వెలుతురు జనవరి 23:**
జనవరి 23, 1897 న జన్మించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత దేశ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని , జయంతే తప్ప , వర్ధంతి లేని ఏకైక మహోన్నతమైన నాయకుడు మన నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున కరీంనగర్లోని సుభాష్ నగర్ లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే, సుభాష్ చంద్రబోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన గొప్ప యోధుడన్నారు .
మీ రక్తాన్ని ధారపోయండి ..మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానని చెప్పి భారత ప్రజలను బ్రిటిష్ వ్యతిరేక పోరాటంలో తమతో పాటు చేరమని బోస్ పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యంగా దేశ స్వతంత్రం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ , ఇండియన్ నేషనల్ ఆర్మీని బోస్ స్థాపించారన్నారు. జైహింద్ అనే ఉత్తేజ పూరితమైన నినాదంతో, స్వాతంత్రం ఒకరు ఇచ్చే బిక్ష కాదు, యుద్ధం చేసి సాధించుకోవాల్సిన హక్కు అని ఎలుగెత్తి చాటిన నాయకుడు నేతాజీ అన్నారు. మొట్టమొదటి స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని అండమాన్లు ఏర్పాటు చేసిన ఘనత నేతాజీ దే నన్నారు. బ్రిటిష్ పాలెం నుండి భారత దేశ స్వతంత్రానికి మార్గం సుగమం చేసిన సాధన పద నిర్మాణ దక్షుడు, జాతీయ భావాలున్న నిజమైన విప్లవ నేత పుట్టినరోజు వేడుకలను ప్రతి ఏటా పండుగల నిర్వహించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రధానంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరణం కూడా వివాదాస్పదమైందని, 1945 ఆగస్టు 18 లో తైవాన్లో జరిగిన విమాన ప్రమాదంలో బోసు మరిణించాడని ప్రకటించినప్పటికి, అతను ప్రమాదం నుంచి బయట పడి అజ్ఞాతం లోకి వెళ్ళాడని , ఆయన ఇంకా జీవించి ఉన్నారనే విశ్వాసంతో ఆయన వర్ధంతి కార్యక్రమాలు జరగవన్నారు. ఇట్టి కార్యక్రమంలో కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, నాయకులు బల్బీర్ సింగ్, పాదం శివరాజ్, కైలాస నవీన్, శీను, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



## 2 వేల కోట్ల తో కోహెడ మార్కెట్ ను నిర్మిస్తాం


### - మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 23:**
త్వరలో కోహెడ ప్రాంతంలో 2వేల కోట్లతో 2వందల ఎకరాలలో నూతన మార్కెట్ కి శంకుస్థాపన చేస్తామని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు, గురువారం నాడు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని కోహెడ రెవెన్యూ పరిధిలో దాదాపు 200 ఎకరాలలో 2000 వేల కోట్లతో దేశం లోనే అతిపెద్ద నూతన అదునాతన మార్కెట్ ఏర్పాటు కై మంత్రి వర్గంలో నిర్ణయం తీస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు గురువారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి పాల్గొన్న పలు అభివృద్ధి ప్రారంభోత్సవాల అనంతరం జరిగిన సభలో గౌరవ రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు, ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సుధాన్ రెడ్డి. మార్కెట్ కమిటీ పాలక మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు,





## సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన

- డ్రైపోర్టు నిర్మించి మచిలీపట్నం అనుసంధానం చేయాలని నిర్ణయం




**హైదరాబాద్,జనవరి23( వెలుతురు):**

తెలంగాణకు భారీగా పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా దావోస్ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, అధికారుల బృందం.. అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆకర్షించే పనిలో పడింది. ఈ క్రమంలోనే దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం, సీఐఐ, హీరో మోటార్ కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ క్రమంలోనే రవాణా రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు బిజినెస్‌మెన్‌లు ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే తమ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇప్పటికే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను.. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా మార్చేందుకు అందరు కలిసి కృషి చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో డ్రైపోర్టును నిర్మిస్తామని దావోస్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ డ్రైపోర్టు నిర్మాణంతో తెలంగాణను వేర్‌హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. తెలంగాణకు తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు.. కొత్తగా డ్రై పోర్టును నిర్మించి.. సమీపంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం పోర్టుకు ప్రత్యేకంగా రోడ్డు, రైలు మార్గాలతో దాన్ని అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు.

## ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా?



**అమరావతి,జనవరి23( వెలుతురు):**

ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యే ఛాన్స్ ఉంది. 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీజీగా బాధ్యతలు నిర్వరిస్తున్నారు. ప్రస్తుత డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో హరీష్ గుప్తాను తదుపరి పోలీస్ బాస్‌గా నియమించనున్నట్లు తెలుస్తోంది. తిరుమలరావు ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత ఆయన్ను ఆ పోస్టులో కొనసాగించే అవకాశం ఉంది.కాగా, సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ కుమార్ గుప్తాను ఏపీ డీజీపీగా ఎన్నికల సంఘం నియమించింది. దీంతో కొన్ని రోజుల పాటు ఆయన ఆ పోస్టులో కొనసాగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆయన పదవీ విరమణ చేశాక సీనియారిటీ జాబితాలో 1991వ బ్యాచ్‌కు చెందిన అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ మొదటి స్థానంలో ఉంటారు. హరీష్ గుప్తా రెండో స్థానంలో ఉన్నారు.

## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,జనవరి23( వెలుతురు):**

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గి చలితీవ్రత నానాటికి పెరుగుతుండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉదయం వేళల్లో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు చలికారణంగా గజగజ వణికిపోతున్నారు. గురువారం రాష్ట్రంలోని పలు జిల్లాలో దట్టమైన పొగమంచు కమ్మేయడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పొగమంచు కారణంగా యాదాద్రి, భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని కాల్వపల్లి వాగులో కారు ప్రమాదానికి గురైంది. పొగమంచు రోడ్డును కప్పేయడంతో వాగులోకి కారు దూసుకెళ్లింది. కారులో ఉన్నవారు సురక్షితంగా బయటపడ్డారు. విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు.మేడ్చల్ జిల్లాలోని మేడిపల్లి మండలంలో ఉదయం 9 గంటల వరకు పొగమంచు దగ్గలేదు. వరంగల్ రహదారిపై రోడ్లు పొగమంచుతో వాహనాలు కనిపించక ప్రయాణం ప్రమాదకరంగా మారింది. వాహనదారులు వాహనాలకు లైట్లు వేసుకుని వేగాన్ని తగ్గించుకుని ప్రయాణం చేశారు. హైదరాబాద్ నగరంలో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. పటాన్‌చెరులో 9.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. రాజేంద్రనగర్ 10.5, ఖమ్మంలో 18, రామగుండంలో 12.3 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పెరిగిన చలి, కాలుష్యం వల్ల చిన్నారులు, వృద్ధులు శ్వాస సంబంధిత సమస్యలతో ఆసుపత్రుల పాలవుతున్నారు.



# మీ రచనలు మా అందరికీ ఆదర్శం

- కొండల్‌రావు సారంటే మా అందరికీ హడల్...
- "రామాయణ కల్పవృక్షం - లోకానుశీలనం" సాహస విశ్లేషణ
- ఎస్సారార్ కాలేజీ అంటే గుర్తొచ్చేది కొట్లాటలు...విజయాలే
- కాలేజీ అభివృద్ధికి తప్పకుండా క్రుషి చేస్తా
- సమాజంలో విలువలు పడిపోతున్నయ్...
- మీ రచనలతో ప్రజలను మేల్కొల్పండి
- అవాస్తవాలను ఖండించకపోవడం కూడా తప్పే
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- ఎస్సారార్ కళాశాలలో 3 పుస్తకాలను ఆవిష్కరించిన బండి సంజయ్




**కరీంనగర్ వెలుతురు జనవరి 23:** ప్రముఖ రచయితలు డాక్టర్ వెలిచాల కొండల్ రావు, డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, ప్రొఫెసర్ కలువకుంట రామక్రిష్ణ రచనలు తమకు ఆదర్శమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వారి రచనలు తమకు పాఠాలే కాకుండా అప్పుడప్పుడు గుణపాఠాలు కూడా అవుతాయని వ్యాఖ్యానించారు. సమాజంలో నైతిక విలువలు, కుటుంబ బంధాలు పతనమవుతున్నాయని, రచయతలు, కవులు తమ రచనలతో మళ్లీ ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సమాజంలో జరిగే చెడును, అవాస్తవాలను ఖండించకపోవడం కూడా తప్పే అవుతుందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ధర్మం అనేది ఆధారంగా రచనలు, కవిత్యాలు రాయాలని కోరారు. ఈరోజు ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల సెమినార్ హాలులో డాక్టర్ గండ్ర లక్ష్మణరావు రచించిన "రామాయణ కల్పవృక్షం – లోకానుశీలనం", డాక్టర్ మండలోజు నర్సింహాస్వామి రచించిన "డాక్టర్ వెల్చాల కొండల్ రావు జీవితం – వాఙ్మయ సేవ", ప్రొఫెసర్ కలువకుంట రామక్రిష్ణ గారు "ఫ్రాగ్రన్స్ ఆఫ్ లైఫ్" పేరిట రచించిన ఇంగ్లీష్ అనువాద పుస్తకాలను బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు....

ఎస్సారార్ కళాశాల అంటే నాకు గుర్తొచ్చేవి కొట్లాటలు...విజయ ధ్రువీకరణ పత్రాలే. ఈ కాలేజీలోనే నిరంతరం కొట్లాడుకునే వాళ్లం. అట్లాగే ఎస్సారార్ కళాశాల పరిధి కూడా నా కార్పొరేటర్ పరిధిలోనిదే. గెలిచిన ప్రతిసారి ఎన్నికల ధ్రువీకరణ పత్రాలు అందుకున్నది కూడా ఇక్కడే. కాబట్టి ఎస్సారార్ కళాశాల అభివృద్ధికి తప్పకుండా నావంతు క్రుషి చేస్తా.

ముగ్గురు ఉద్దండులు (తోపులు) రచించిన పుస్తకాలను నాలాంటి సామాన్యుడి చేతుల మీదుగా ఆవిష్కరించడం అద్రుష్టంగా, గర్వంగా భావిస్తున్నా. సామాన్యుడిని. రాజకీయ నాయకుడిని. మీ రాతలు, కవిత్వాలు సమాజానికి అద్దం పట్టేవే. మా అందరికీ పాఠాలే. కొన్నిసార్లు గుణపాఠాలుగా భావిస్తూ మా నడవడికను మార్చుకుంటాం.

సమాజంలో జరిగే మంచి చెడులను ఎప్పటికప్పుడు మీ రచనలతో లేవనెత్తుతూ సమాజాన్ని అప్రమత్తం చేస్తారు. లోకం పోకడలపై మీరు సంధించే అక్షరాలు మాలాంటి వాళ్లకు ఎప్పటికప్పుడు హెచ్చరికలే. అందువల్లనే మేమంతా పండితుల మాటలను వింటూ ఉంటాం. అట్లాంటి గొప్ప పేరున్న పండితుల్లో నాకు బాగా నచ్చిన వారు మా కొండల్ రావు సార్, డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, డా" కలువకుంట రామకృష్ణ గార్లు. మీరంతా మాలాంటి వాళ్లందరికీ మార్గదర్శకులు. ఇగ కొండలరావు సార్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ తరానికి ఆదర్శం. వారి అంకిత భావం, వృత్తి నిబద్ధత మాలాంటి ఎందరికో ఆదర్శప్రాయం. వారి జీవితం గురించి, సాహిత్య సేవ గురించి రాయాలంటే పీహెచ్ డీ గ్రంథమైతది. 'జయంతి' పత్రిక నిర్వహణ కొండల్ రావు సార్ సాహిత్య సేవకు నిలువెత్తు నిదర్శనం. ఇగ మన కరీంనగర్ పండిత దిగ్గజం లక్ష్మణరావు గారి గురించి ఎంత చెప్పినా తక్కువే. తెలుగు రాష్ట్రాల్లోనే సుపరిచితుడు. వారి ప్రసంగాలను చాలాసార్లు వినేవాడిని.

ఇగ మనందరికీ శ్రీరామచంద్రుడన్నా, రామాయణమన్నా గుండెల్లో పెట్టుకొని పూజించుకుంటాం. ఎందుకంటే రామాయణం మనకు నిత్య పారాయణం. ఎప్పుడు, ఏ రూపంలో విన్నా మళ్లీ మళ్లీ వినాలన్పించేంత నిత్య నూతనం. నా ఆదర్శ రాముడు, అందాల రాముడు, అభినవ రాముడు, అయోధ్య రాముడే మనందరికీ ఆదర్శం. ధర్మానికి ప్రతి రూపం రాముడు. ఆదర్శాలు చెప్పడం కాదు, ఆచరించి చూపిన మహనీయుడు. అటువంటి శ్రీరాముడి చరిత్రను 'రామాయణ కల్పవృక్షం' పేరుతో విశ్వనాథ సత్యనారాయణ మనకు గొప్ప పుస్తకాన్ని అందించారు.

విశ్వనాథ సత్యనారాయణ గారు గొప్ప కవి. ఆయనే ఒక మహా విశ్వవిద్యాలయం. బతికి ఉన్నంత కాలం మన సాంప్రదాయాలు, కట్టుబాట్లు చెదరకుండా కాపాడిన మహానుభావుడు. వారు రచించిన 'రామాయణ కల్పవృక్షం' కోట్ల మందిని కదిలించింది. ఆ పుస్తకంలోని అంశాలపై విశ్లేషణ(వ్యాఖ్యానం) చేయడమంటేనే ఓ సాహసం. డాక్టర్ గండ్ర లక్ష్మణరావు గారు ఆ సాహసం చేశారు. "రామాయణ కల్పవృక్షం – లోకానుశీలనం" పేరుతో అనేక విషయాలను జోడించి అద్భుతమైన వ్యాఖ్యానం అందించారు. కల్పవృక్షంలోని రత్నాలన్నింటినీ ఒకచోట ఏర్చికూర్చి దండలాగా మార్చి సహజ సుందరంగా, సరళంగా అందరికీ అర్థమయ్యేలా అందించగలిగారు. నిజంగా డాక్టర్ గండ్ర లక్ష్మణరావు చేస్తున్న సాహిత్య సేవ చాలా గొప్పది. వారిని అభినందించకుండా ఉండలేం. కార్పొరేటర్ గా ఉన్నప్పుడు వారి వద్దకు వెళ్లి అనేకసార్లు కరపత్రాలు రాయించుకున్నా.

డా" కలువకుంట రామకృష్ణ గారు కేవలం ఎస్.ఆర్.ఆర్.కాలేజీ ప్రిన్సిపాల్ గా మాత్రమే కాదు, గొప్ప పండితులు కూడా. శ్రీ కృష్ణ, యతీంద్ర రామానుజ జియ్యంగార్ల పుత్రుడు. వారి ఉన్నతికి వారసత్వ సంస్కారమే కారణమైందనుకుంటా. ఇంతటి మహా మహా పండితుల పుస్తకాలను ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నా.

ఈ సందర్భంగా ఇక్కడున్న మహానుభావులైన పండితులు, రచయితలను నేను కోరేదొక్కటే... సమాజంలో నైతిక విలువలు పతనమవుతున్నయ్. కుటుంబ బంధాలు సన్నగిల్లుతున్నయ్. విదేశీ సంస్కృతి పేరుతో జాతీయ భావజాలంపై పెద్ద ఎత్తున దాడి జరుగుతోంది. కార్పొరేట్ శక్తులు విదేశీ మోజును, విదేశీ సంస్కృతిని మనమీద బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తున్నయ్. ధర్మం ఆధారంగా రచనలు, కవితలు రాయాలని కోరుతున్నా. సొంత నిర్ణయాలను, అవాస్తవాలను సమాజంపై రుద్దే ప్రయత్నాలను తిప్పికొట్టాలి. వాటిని ఖండించకపోతే కూడా తప్పే అవుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

మన దేశ సంస్కృతి, సంప్రాదాయాల గొప్పతనాన్ని, ఘనమైన వైభవాన్ని నేటి యువతకు తెలియజేయండి. విదేశీ మోజులో పడి మన సంస్కృతి, సాంప్రదాయాలను మర్చిపోతే జరిగే నష్టాన్ని అర్థమయ్యేలా రచనలు చేయండి. కుటుంబ బంధాలను, నైతిక విలువలను పెంపొందించండి. ఇట్లాంటి పెద్దలు రచించే పుస్తకాలను చదవాలని కోరుతున్నా. ఇట్లాంటి పుస్తకాలను చదవకుండా టీవీలు, సీరియల్స్, ఇంటర్నెట్ కు పరిమితం కావడం సరికాదు..

మీ రచనలు విదేశీ మోజుల పడే వారికి అంకుశం కావాలి.

జాతీయ వాద భావజాలాన్ని పెంపొందించేందుకు, మన యువతను మేల్కొల్పే సూర్యకిరణాలు కావాలే. దేశాన్ని ప్రేమించే, దేశ గౌరవాన్ని కీర్తించేలా కవిత్వాలు, పుస్తకాలను నేటి తరానికి అందించాలే.

అంతిమంగా మనసులను కలిపి ఉంచే కవిత్వం రావాలని కోరుతూ ఈ అవకాశాన్ని కల్పించినందుకు మరొక్కసారి మీ అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా.

# సీఎం ఫోటో పెట్టని ఎమ్మెల్యే మాకొద్దు..

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి
- పటాన్ చెరు లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం.
- మహిపాల్ రెడ్డి డౌన్ డౌన్, గో బ్యాక్, సేవ్ కాంగ్రెస్ నినాదాలతో నిరసన చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు.
- పటాన్ చెరులో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తున్నాడంటూ ఆవేదన.
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసీఆర్ ఫోటో తీసేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు.
- పటాన్ చెరు జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన





**పటాన్ చెరు వెలుతురు జనవరి 23:** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఇటీవల బొల్లారం మున్సిపాలిటీలో జరిగిన సంఘటనను నిరసిస్తూ, నిఖార్సైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిరసనకు దిగారు. ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ పటాన్ చెరు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ రహదారిపై బైఠాయించి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి డౌన్ డౌన్..సేవ్ కాంగ్రెస్ అంటూ కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పట్టించుకోవడం లేదని, అన్నింటిలో బీఆర్ఎస్ నాయకులను ప్రాధాన్యత ఇస్తున్నాడని ఆరోపంచారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలో దూసుకెళ్తున్న కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. అయినప్పటికీ పలువురు కార్యకర్తలు లోపలికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను పెట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజాపతినిధులు, నాయకులను నిర్లక్ష్యం చేస్తూ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం సైతం ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కార్యక్రమాలు చేపడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి ఫోటో ఎందుకు పెట్టడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల బొల్లారం మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. పనులు పూర్తికాకముందే హడావుడి చేసి ప్రారంభోత్సవాలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉంటూ పార్టీ అసలైన నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.





# ఏంటి బెదిరిస్తున్నారా..?

## అభిమానులపై అనుపమ అసహనం

సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద నెటిజన్లు చేసే కామెంట్లు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందే. ఇక బయట హీరోయిన్లు కనిపిస్తే కొంత మంది ఆకతాయిలు హద్దులు దాటుతుంటారు. ఇక హీరో హీరోయిన్లు బయటకు వచ్చే ముందే టైట్ సెక్యూరిటీతో వస్తుంటారు. అందుకే ఈ బౌన్సర్ల కల్చర్ కూడా ఎక్కువగా పెరిగింది. అభిమానం పేరుతో కొంత మంది ఆకతాయిలు చేసే చేష్టలు హద్దులు దాటుతుంటాయి. తాజాగా అనుపమ






సింపుల్‌గా ఎంట్రీ ఇచ్చే ప్రయత్నం చేసింది. ఇక అనుపమ పరదా మూవీతో త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనుపమ సింపుల్‌గా ఎలాంటి బంధోబస్తు లేకుండా వచ్చేసింది. ఇలా సినిమాలో వాడిన వాహనంతో అనుపమ సినిమాలోని గెటప్‌తోనే ఎంట్రీ ఇచ్చింది. దీంతో అనుపమని అభిమానులు చుట్టు ముట్టేశారు. దీంతో వాహనం ఎక్కువ వేగంగా ముందుకు వెళ్లలేకపోయింది. దీంతో అనుపమను ఫోటోలు తీసుకోవడం, సెల్ఫీలు తీసుకోవడం, హాయ్ చెప్పండి.. బాయ్ చెప్పండి అంటూ ఇలా అభిమానులు ఇష్టమొచ్చినట్టుగా ప్రవర్తిస్తూ వచ్చారు. దీంతో అనుపమ నవ్వుతూనే వారి మీద అసహనం వ్యక్తం చేసింది. ఏంటి? బెదిరిస్తున్నారా? హాయ్ చెప్పు.. బాయ్ చెప్పు.. అని బెదిరిస్తున్నారా? అంటూ అనుపమ తన కోపాన్ని ఆపుకుంటూనే నవ్వుతూ కౌంటర్లు వేసింది. ప్రస్తుతం అనుపమ వీడియో అయితే నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతోంది. అనుపమకు హిట్లు వచ్చినా, ఫ్లాపు వచ్చినా కూడా గ్రాఫ్ పెరగడం లేదు.. తగ్గడం లేదు. ఎప్పుడూ అదే గ్రాఫ్‌ను మెయింటైన్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. కార్తికేయ 2, 18 పేజీస్ అంటూ మంచి హిట్లు వచ్చాయి. అయినా కూడా అనుపమకు అనుకున్న రేంజ్‌లో మళ్లీ సినిమాలు పడలేదు. ఆమె కూడా చాలా సెలెక్టివ్‌గా స్క్రిప్ట్‌లను ఎంచుకుంటున్నట్టుగా కనిపిస్తోంది. అందుకే ఈ పరదా మూవీని ఏరికోరి మరీ చేసింది. సుబ్బు పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని అనుపమ పరదా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో చెప్పిన మాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.


# మరో వెబ్‌సిరీస్‌లో సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో ఒకరు సమంత. సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. సమంత క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం యూఎస్ టూర్‌లో ఉన్న విషయం తెలిసిందే. యూఎస్‌లో తన వర్కవుట్ సెషన్‌తోపాటు ఇతర కార్యకలాపాల గురించి అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేసుకుంది. అయితే సామ్ తన లాంగ్ ట్రిప్ వెకేషన్ ముగించుకొని ఇండియాకు తిరిగొచ్చేసింది. బుధవారం చెన్నై, ముంబైలో జరిగిన ఈవెంట్స్‌లో పాల్గొన్నది. చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ కోసం చెన్నై సూపర్ చాంప్స్ జెర్సీని లాంచ్ చేసింది. ఈవెంట్ ముగిసిన తర్వాత ముంబైకి పయనమైంది. మళ్లీ చాలా కాలం తర్వాత తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది. ఇప్పుడీ అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు సామ్ అభిమానులు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు.



# నేను మనీని బ్లాక్‌లో తీసుకోను

## - వెంకటేష్



2025 సంక్రాంతి కానుకగా వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా మొదటి వారం రోజుల్లో రూ.230 కోట్ల వసూళ్లు రాబట్టింది. కేవలం తెలుగులో విడుదల అయ్యి ఈ స్థాయి వసూళ్లు సాధించడం రికార్డ్‌గా చెప్పుకోవచ్చు. తెలుగులో మాత్రమే విడుదల అయ్యి పాన్ ఇండియా సినిమాల రేంజ్‌లో వసూళ్లు సాధిస్తున్న ఈ సినిమాకి సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేశారు. దిల్ రాజు ఐటీ రైట్స్ జరుగుతున్న కారణంగా ఈ మీడియా సమావేశంకు హాజరు కాలేదు. హీరోయిన్స్ ఇద్దరూ మొన్నటి వరకు హైదరాబాద్‌లో ఉండి వెళ్లి పోయారు. దాంతో ఈ సక్సెస్ మీట్‌లో హీరో వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, సంగీత దర్శకుడు భీమ్స్ పాలు పాల్గొన్నారు. సినిమా సక్సెస్ నేపథ్యంలో మీడియాతో తమ అనుభవాలను, సంతోషాన్ని పంచుకున్నారు. ఆ సమయంలో రిపోర్టర్స్ పలు ప్రశ్నలను వీరిని అడిగారు. వెంకటేష్ గారితో ఒక రిపోర్టర్... ఐటీ రైడ్స్ గురించి నిర్మాతలతో మాట్లాడిన సమయంలో హీరోలు కనుక తమ పారితోషికంను మొత్తం వైట్ తీసుకుంటే ఏ నిర్మాత బ్లాక్ మనీ ఇవ్వాల్సిన అవసరం లేదు అంటున్నారు.. దీనిపై మీ అభిప్రాయం ఏంటని ప్రశ్నించారు. అందుకు వెంకటేష్ స్పందిస్తూ.. ఇతర హీరోల విషయం తనకు తెలియదు కానీ, తాను మాత్రం ఫుల్ వైట్. తీసుకునేది కొంచమే, ఎక్కువ తీసుకోను.. అదీ ఆఫీస్ వాళ్లు తీసుకుంటారు అన్నారు. తాను పారితోషికం ఎక్కువ తీసుకోనని, తీసుకునే కొంత మొత్తాన్ని పూర్తిగా వైట్ మనీగా తీసుకుంటానని వెంకటేష్ క్లీయర్‌గా చెప్పుకొచ్చారు. ఈమధ్య కాలంలో యంగ్ స్టార్ హీరోలు వందల కోట్ల పారితోషికాలు అందుకుంటున్న కారణంగా వారు కొంత మొత్తాన్ని బ్లాక్ మనీగా తీసుకుంటారనే టాక్ ఉంది.

# ఇంకా హార్డ్‌వర్క్ చేయి

## డైరెక్టర్ రవిపూడికి చిరంజీవి సలహా

సినిమాకు బ్లాక్ బస్టర్ సక్సెస్ దక్కడంతో దర్శకుడు అనిల్ రావిపూడి పోస్ట్ రిలీజ్ ప్రమోషన్స్‌తోనూ దూసుకు పోతున్నారు. సినిమా విడుదల తర్వాత వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో అనిల్ రావిపూడి మాట్లాడుతూ సినిమా కోసం తాను అనుకున్న నటీనటులను, సాంకేతిక నిపుణులను తీసుకున్నాను. ఎక్కడా రాజీ పడాల్సిన అవసరం రాలేదని అన్నారు. నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ గారు తనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని, బడ్జెట్ విషయంలో తాను అనుకున్న దానికి వారు ఓకే చెప్పారని అన్నారు. నిర్మాతలు తనపై చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ వారు ఎన్నో గొప్ప విజయాలను అందుకున్నారు, నాపై వారు చూపించే అభిమానంతో అలా మాట్లాడారని చెప్పుకొచ్చారు. అనిల్ రావిపూడి తదుపరి సినిమాను మెగాస్టార్ చిరంజీవితో చేయబోతున్న విషయం తెల్సిందే. కనుక సంక్రాంతికి వస్తున్నాం సినిమాపై మెగాస్టార్ రియాక్షన్ ఏమై ఉంటుంది అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి ఆ విషయమై స్పందిస్తూ... చిరంజీవి గారు ఊర్లో లేరు. ఆయన సినిమా రిజల్ట్ గురించి తెలిసి నాకు మెసేజ్ చేశారు. చాలా సంతోషంగా ఉంది, మన సినిమాకు ఇంకా ఎక్కువ హార్డ్ వర్క్ చేయి అని చెప్పారు. సినిమా చూసి ఉంటే తప్పకుండా ఫోన్ చేసి మరిన్ని విషయాలను ఆయన చెప్పేవారు. ఈ సినిమా ఫలితంతో ఆయన చాలా సంతోషంగా ఉన్నారని అనిల్ రావిపూడి పేర్కొన్నారు.





# దిల్‌రాజ్ తల్లికి అస్వస్థత.. ఆసుపత్రికి తరలింపు

గత మూడు రోజులుగా టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో ఐటీ సోదాలు జరుగుతున్న విషయం తెలిసిందే. సోదాల్లో భాగంగా ఇప్పటికే ఐటీ అధికారులు దిల్ రాజుతో పాటు అతడి భార్యను విచారించడంతో పాటు వారి బ్యాంక్ వివరాలను అడిగినట్లు సమాచారం.



అయితే గత మూడు రోజులుగా జరుగుతున్న దాడి నేపథ్యంలో దిల్ రాజు తల్లి అస్వస్థతకు గురయ్యింది. దీంతో వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఐటీ శాఖకు సంబంధించిన వెహికిల్‌లోనే ఆమెని హాస్పిటల్‌కు తీసుకెళ్లారు కుటుంబ సభ్యులు. వీరితో పాటు ఐటీ శాఖకు సంబంధించిన మహిళా అధికారి వెళ్లారు. మరోవైపు ఐటీ అధికారులు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ , మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు ఆయా సినిమాలకు పెట్టిన పెట్టుబడులు, ఆదాయాలపై ఆరాతీస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.

# వర్మకు అంధేరీ కోర్టు షాక్

## మూడు నెలల జైలుశిక్షతోపాటు రూ.3.72 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు అంధేరీ కోర్టు షాక్ ఇచ్చింది. చెక్ బౌన్స్ కేసులో ఆర్జీవీ మూడు నెలల జైలు శిక్షను విధించింది. అంతే కాకుండా 3.72 లక్షలు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని కోర్టు స్పష్టం చేసినట్టుగా తెలుస్తోంది. 2018లో మహేష్ చంద్ర మిశ్రా వేసిన ఈ కేసులో భాగంగా కోర్టు నేడు ఈ విధంగా తీర్పునిచ్చింది. మరి వర్మ దీనిపై ఎలా రియాక్ట్ అవుతాడో చూడాలి. గత ఏడేళ్లు కోర్టులో వాదనలు జరుగతూనే ఉన్నాయట. కానీ వర్మ మాత్రం ఏనాడూ కోర్టులో హాజరు కాలేదని సమాచారం. దీంతో ఆగ్రహించిన కోర్టు వర్మకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి ఇలా తీర్పుని ఇచ్చింది. వర్మ ప్రస్తుతం కమ్ బ్యాక్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గానే సత్య రీ రిలీజ్ సందర్భంగా వర్మ రియలైజ్ అయ్యాడు. తాను ఇంత గొప్ప సినిమాల్ని తీశానంటే నమ్మబుద్ది కావడం లేదని, తనకు పరిశ్రమ ఇచ్చిన అవకాశాల్ని ఉపయోగించుకోలేదని, మధ్యలో పిచ్చి పిచ్చి చిత్రాలన్నీ చేశానని వర్మ పశ్చాతాప్పడ్డాడు. ఇక తాను మంచి చిత్రాలే తీస్తానని చెప్పుకొచ్చాడు. ఈ క్రమంలోనే సిండికేట్ అనే ఓ కొత్త మూవీ గురించి ప్రకటించాడు. టైటిల్‌తో పాటుగా సినిమా కాన్సెప్ట్‌ను కూడా పంచుకున్నాడు. క్రైమ్ ఎప్పుడూ అంత కాదని, రూపం మార్చుకుంటుందని, మనుషులే జంతువుల కంటే క్రూరమైన వాళ్లు అనే కాన్సెప్టులతో సిండికేట్ సినిమా ఉంటుందని వర్మ చెప్పుకొచ్చాడు. చూస్తుంటే మళ్లీ సర్కార్, సత్య రేంజ్‌లో మూవీని వర్మ ప్లాన్ చేసినట్టుగా కనిపిస్తోంది. త్వరలోనే సిండికేట్ కాస్ట్ అండ్ క్రూ గురించి ప్రకటిస్తానని వర్మ తెలిపాడు. మరి వర్మ మాటలు ఇప్పుడు నిర్మాతలు నమ్మే స్థితిలో ఉన్నారా? అసలు వర్మ చిత్రాలు అంటే ఆడియెన్స్ చూస్తారా? అన్నది అనుమానమే. గత కొన్నేళ్లుగా పిచ్చి,



అడల్డ్, పనికి రాని చిత్రాలు తీస్తూ వర్మ తన ఇమేజ్‌ను తానే సర్వ నాశనం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ కేసుకు సంబంధించి ట్విట్టర్ వేదికగా స్పందించారు వర్మ. నా మీద అంధేరి కోర్టు విధించిన శిక్షకు సంబంధించి నేను క్లారిటీ ఇవ్వాలి అనుకుంటున్నాను.. ఇది 7 ఏండ్ల క్రితం నాటి విషయం. నా మాజీ ఉద్యోగితో ? 2.38 లక్షల వివాదానికి సంబంధించినది. నా న్యాయవాదులు ఈ ఫిర్యాదుపై విచారణ జరుపుతున్నారు. కేసు ప్రస్తుతం కోర్టులో ఉన్నందున దీని గురించి ఇంతకంటే ఏం చెప్పలేను అంటూ ఆర్జీవీ రాసుకోచ్చాడు.

# డైరెక్టర్ ఓం రమేశ్ కృష్ణ మిస్సింగ్

హైదరాబాద్‌లో మూవీ డైరెక్టర్ ఓం రమేశ్ కృష్ణ అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మియాపూర్‌లోని ఫ్రెండ్స్ కాలనీలో నివాసముంటున్న రమేశ్ కృష్ణ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు రమేశ్ కృష్ణ కోసం వెతికారు. ఎక్కడా కూడా ఆచూకీ లభించకపోవడంతో తన భర్త కనిపించడం లేదంటూ రమేశ్ కృష్ణ భార్య శ్రీదేవి మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేసింది. తన భర్త ఈ నెల 4న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొంది. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోలీసులు దర్యాప్తులో భాగంగా ఇండస్ట్రీలో రమేశ్ కృష్ణతో పని చేసిన వారిని, స్నేహితులను విచారిస్తున్నారు.



# కరీంనగర్ లో రాజకీయ విమర్శలు చేయను

- అందరితో కలిసి పనిచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
- పదవులొస్తాయి పోతాయి అభివృద్ధే శాశ్వతం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు
- ఎమ్మెల్యే గంగుల, మేయర్ సునీల్ రావుతో కలిసి 'ఇంటిగ్రేటెడ్ మార్కెట్' ను ప్రారంభించిన కేంద్ర మంత్రి



**కరీంనగర్ వెలుతురు జనవరి 23:**



రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి, పోతుంటాయని, కానీ చేసిన అభివృద్ధే శాశ్వతంగా నిలిచిపోతుందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇకపై తాను రాజకీయ విమర్శలు చేయదల్చుకోలేదన్నారు. జెండా, ఎజెండాలను పక్కనపెట్టి అభివృద్ధే ధ్యేయంగా అన్ని పార్టీల నాయకులతో కలిసి పనిచేస్తానన్నారు. గురువారం రోజున కరీంనగర్ లో ఎమ్మెల్యే గంగుల, మేయర్ సునీల్ రావుతో కలిసి 14 వ డివిజన్ లో పలు పనులను, పద్మానగర్ లోని 16వ డివిజన్ లో నూతనంగా నిర్మించిన 'ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్' ను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే.... స్మార్ట్ సిటీ నిధులు అనేక కారణాలవల్ల పూర్తిగా వినియోగం లోకి రాలేదు. ఇప్పుడిప్పుడే అవన్నీ ఖర్చు చేసి అభివృద్ధి చేసుకుంటున్నం. వరంగల్ కు ధీటుగా కరీంనగర్ ను అభివృద్ధి చేసుకుంటున్నం. కేంద్రం నుండి తప్పకుండా నిధులు తీసుకొస్తా. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధుల కోసం కొట్లాడి సాధించుకుంటాం. రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ చేసిన అభివృద్ధే శాశ్వతంగా నిలిచిపోతుంది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇకపై తాను రాజకీయ విమర్శలు చేయదల్చుకోలేదు. జెండా, ఎజెండాలను పక్కనపెట్టి అభివృద్ధే ధ్యేయంగా అన్ని పార్టీల నాయకులతో కలిసి పనిచేస్తా.

# కరీంనగర్ లో వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

- నేడు కరీంనగర్ కు కేంద్ర మంత్రి ఖట్టర్ వస్తున్నారు
- రాష్ట్ర మంత్రులు కూడా హాజరవుతున్నారు
- ప్రజలంతా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరిన సంజయ్





**కరీంనగర్ వెలుతురు జనవరి 23:**

కరీంనగర్ లోని పద్మానగర్ లో దాదాపు రూ.14 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ లో రూ.14 కోట్లతో నిర్మించిన ఈ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. నాకు తెలిసి రాష్ట్రంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఇంత మంచి మార్కెట్ ఎక్కడా లేదనుకుంటా. ఈ మార్కెట్ కరీంనగర్ ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. దీంతోపాటు కరీంనగర్ లోని ఇతర వార్డుల్లోనూ ప్రజల సౌకర్యార్థం ఈ మార్కెట్లను నిర్మించి అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. దానివల్ల ప్రజలకు దూరాభారం తగ్గుతుంది. ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంకా సహకరించాలని కోరుతున్నా. అట్లాగే వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ నిధులను చెల్లించాల్సి ఉంది. వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నా. అట్లాగే శుక్రవారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కరీంనగర్ లో 24 గంటలపాటు మంచి నీటి సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నరు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ రావు హాజరు కాబోతున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డులో నిర్వహించే సభకు ప్రజలంతా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరుతున్నా.








Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com